తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
10 ఆగష్టు 2026
పేజీలు : 8
Follow :

# సింగరేణికి కోయగూడెం..జేవీఆర్-3 బొగ్గు బ్లాకులు కేటాయించాలి

**- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి బీఎంఎస్ ప్రతినిధి బృందం విజ్ఞప్తి..**
**- సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ప్రధాన కార్యదర్శి కుమారస్వామి..**



గోదావరిఖని, జనంసాక్షి : ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోకుండా నిలిచిపోయిన కోయగూడెం ఓసీ-3, జేవీఆర్ ఓసీ-3 బొగ్గు బ్లాకులను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌కు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డిని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబీకేఎంఎస్--బీఎంఎస్) నాయకులు కోరారు.ఈ సందర్భంగా హైదరాబాదులోని దిల్ కుష్ అతిథి గృహంలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ అంశంపై కిషన్‌రెడ్డి సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారని వారు తెలిపారు.మణుగూరు పీకే ఓసీ-2 డిప్‌సైడ్ ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టును సింగరేణికి దక్కేలా కేంద్ర మంత్రి తీసుకున్న చొరవను స్వాగతిస్తూ, అదే తరహాలో కోయగూడెం ఓసీ-3, జేవీఆర్ ఓసీ-3 బ్లాకుల విషయంలోనూ చర్యలు తీసుకోవాలని కోరారు. ఏబీకేఎంఎస్ కార్యదర్శి పి.మాధవనాయక్, బీఎంఎస్ అధ్యక్షుడు అప్పాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి కుమారస్వామి తదితరులు కేంద్ర మంత్రిని కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు.సింగరేణికి కొత్త గనులు అందుబాటులోకి రాకపోవడంతో ప్రస్తుత గనుల్లో బొగ్గు నిల్వలు క్రమంగా తగ్గుతున్నాయని కొన్ని గనులు మూసివేత దశకు చేరుకోవడంతో బొగ్గు ఉత్పత్తిపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు.ఈ ఏడాది సుమారు 12 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి తగ్గే పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు.గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి యాజమాన్యం ఈ బొగ్గు బ్లాకుల వేలం ప్రక్రియలో పాల్గొనకుండా నిర్ణయాలు తీసుకున్నారని వారు ఆరోపించారు.ప్రైవేట్ సంస్థలకు కేటాయించిన కోయగూడెం ఓసీ-3, జేవీఆర్ ఓసీ-3 బ్లాకుల్లో ఇప్పటివరకు ఉత్పత్తి ప్రారంభం కాకపోవడానికి భూసేకరణ సమస్యలు,న్యాయపరమైన వివాదాలు, గిరిజన ప్రాంతాలకు సంబంధించిన నిబంధనలు, స్థానిక సమస్యలు, వివిధ అనుమతుల్లో జాప్యం వంటి కారణాలు ఉన్నాయని నాయకులు తెలిపారు.సంవత్సరాలుగా బొగ్గు ఉత్పత్తికి నోచుకోని ఈ బ్లాకులను సమీక్షించి, చట్టపరంగా సాధ్యమైన విధానాల ప్రకారం అవసరమైతే రీ-అలోకేషన్ చేసి,పునఃకేటాయింపు లేదా పునఃవేలం ద్వారా సింగరేణికి అవకాశం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు."సింగరేణి బొగ్గు ఉత్పత్తికి పుట్టినిల్లైన ఇల్లందు ప్రాంతాన్ని కాపాడుకోవాలి అని ఏళ్ల తరబడి ఉపయోగంలోకి రాని బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయిస్తే బొగ్గు ఉత్పత్తితో పాటు కార్మికుల ఉద్యోగ భద్రత, స్థానిక ప్రజల ఉపాధి, సింగరేణి భవిష్యత్తు బలోపేతమవుతుంది. మణుగూరు పీకే ఓసీ-2 డిప్‌సైడ్ ఎక్స్‌టెన్షన్ తరహాలో ఈ రెండు బ్లాకుల విషయంలోనూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చొరవ తీసుకోవాలి" అని కోరారు.ఈ కార్యక్రమంలో పి.మాధవనాయక్,పులి రాజారెడ్డి, బీఎంఎస్ అధ్యక్షుడు అప్పాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి కుమారస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి సత్తయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీ జీవీ కృష్ణారెడ్డి, కోశాధికారి సాయివేణి సతీష్, లీలాకృష్ణ, సుజేందర్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# బోనాల జాతరలో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్..

గోదావరిఖని, జనంసాక్షి : రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన పలు బోనాల జాతర కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు.అమ్మవారి కృపతో తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# సెలవు దినం అక్రమ మట్టి వ్యాపారులకు వరం

## విచ్చలవిడిగా మట్టి దందాలు



సుల్తానాబాద్,ఆగస్టు 09(జనంసాక్షి) : మండలంలో సెలవు దినాలు వస్తే మట్టి మాఫియా రెచ్చి పోతున్నారని,పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పేరుతో మట్టిని తరలిస్తూ అధిక ధరలకు విక్రయిస్తు సొమ్ము చేసుకుంటున్నారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి.నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలు, తరలింపుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అక్రమ దందాకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు. ముఖ్యమైన,ప్రజా ప్రతినిదుల పేర్లు చెప్పుకుంటూ,అక్రమ మట్టి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతూ ఉందని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి తక్కువ ధరలకు మట్టిని ఇవ్వాల్సి ఉండగా,అందుకు విరుద్ధంగా ఎక్కువ ధరలకు విక్రయిస్తూ, లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నారు.ఇంత జరిగిన సంబంధిత అధికారులు చూచి చూడనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది.అధికారులకు సదరు ప్రజా ప్రతినిదుల,ద్వారా ఫోన్ వెళుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

**అక్రమమట్టి టిప్పర్లతో రోడ్లు ధ్వంసం**

మండలంలోని గట్టె పల్లి శివారు ప్రాంతంలోని ప్రభుత్వ భూముల నుండి, అక్రమ మట్టి తరలింపు టిప్పర్ల రాకపోకలతో రోడ్లు ధ్వంసం ఐ పూర్తిగా దెబ్బ తింటున్నాయని, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ టిప్పర్లు నిత్యం రాకపోకలు సాగించడంతో రహదారిపై గుంతలు ఏర్పడి అధ్వానంగా మారిందని తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ సీజన్ కావడంతో రైతులు పొలాలకు వెళ్లేందుకు రహదారులు దగ్ధం ఐ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి అక్రమ మట్టి తరలింపును అరికట్టి,రహదారులను పరిరక్షించాలని రైతులు కోరుతున్నారు.

## సందర్శకులతో కిటకిటలాడుతున్న

# శీలం జానకి బాయ్ వాటర్ ఫాల్స్

**బిసిర్నాపల్లి వాటర్ ఫాల్స్ కు పోటెత్తిన సందర్శకులు తాకిడి..**

ఇందల్వాయి జనంసాక్షి మండలంలోని సిర్నాపల్లి గ్రామం లోని శ్రీ జానకి బాయ్ చెరువు అలుగు పారుతుండడంతో సిర్నాపల్లి వాటర్ ఫాల్స్ కు సందర్శకుల తాకిడి మొదలైంది, ఈ మేరకు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సిర్నాపల్లి గ్రామంలోని సంస్థాన్ సిర్నాపల్లి రాజు శ్రీ జానకి బాయ్ తమ గ్రామ రైతుల అవసరాల కోసం ఒక పెద్ద చెరువును నిర్మించాలని చరిత్ర చెబుతుంది, అట్టి చెరువుకు సుమారు 40 అడుగుల ఎత్తు గల అలుగును నిర్మించాలని గ్రామస్తులు గుర్తు చేసుకుంటున్నారు, కాగా ఇటీవల గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు సిర్నాపల్లి శ్రీ జానకి బాయ్ చెరువు నుండి అలుగు పారుతుండడంతో సందర్శకులు తాకిడి మొదలైందని చెర్నాపల్లి గ్రామానికి చెందిన ప్రజలు వెల్లడిస్తున్నారు, సందర్శకుల తాకిడితో సిర్నాపల్లి గ్రామానికి పూర్వ వైభవం సంతరించు కుందని ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ గుర్తు చేసుకున్నారు, సందర్శ కుల తాకిడితో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొందన్నారు, సుమారు 200 పూర్వపు సంవత్సరాల క్రితం అప్పటి సంస్థాన అధ్యక్షురాలు శ్రీమతి జానకిబాయి తన సంస్థ పెళ్లె కి చెందిన రైతుల యోగక్షేమాల కోసం పెద్ద చెరువును నిర్మించాలని గుర్తు చేశారు, ఆనాటి చెరువే ఈనాడు ఇందూరు జలపాతంగా కొనసాగుతుందని పలువురు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు, అనేక గ్రామాల నుండి పెద్ద ఎత్తున సందర్శకులు చిరునాపల్లి గ్రామానికి చేరుకుని సిర్నాపల్లి వాటర్ ఫాల్స్ ఆనందాలను తిలకిస్తున్నారని వెల్లడించారు, ఒకప్పుడు నక్సలైట్ గ్రామంగా ప్రసిద్ధి చెందిన సిర్నాపల్లి నేడు శ్రీ సంస్థాన్ సిర్నాపల్లి అధ్యక్షురాలు నిర్మించిన శ్రీ జానకి బాయ్ చెరువు అలుగు పారుతుండడంతో చూపరులతోపాటు సందర్శకులతో కిక్కిరిసిపోతుంది , దీంతో జిల్లా కలెక్టర్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని చెరువు వాటర్ ఫాల్స్ ను పర్యటక ప్రాంతంగా గుర్తించి తగు నిధులు కేటాయించాలని సిర్నాపల్లి గ్రామస్తులు కోరుతున్నారు.



## ఇల్లంతకుంటలో ఘనంగా పోచమ్మ బోనాలు



**ఇల్లంతకుంట, ఆగస్టు 09 (జనంసాక్షి):** ఇల్లంతకుంట మండల కేంద్రంలో మున్నూరు కాపు సంఘం, మాల సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించి పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో సంఘాల నాయకులు, సభ్యులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని పోచమ్మ తల్లిని వేడుకున్నారు.

## వీర కుంగ్‌ఫూ అకాడమీ ఆధ్వర్యంలో బెల్టుల ప్రదానం



**వేములవాడ, ఆగస్టు 9 (జనంసాక్షి):** వీర కుంగ్‌ఫూ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు బెల్టులను ప్రదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇండియన్ గ్రాండ్ మాస్టర్ వీరాచారి విద్యార్థులకు బెల్టులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఏకాగ్రత, క్రమశిక్షణ పెంపొందుతాయని తెలిపారు. ఆత్మరక్షణకు కుంగ్‌ఫూ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా శిక్షణ పొందుతూ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గ్రాండ్ మాస్టర్ నేరెళ్ల శ్రీధర్, మాస్టర్లు, ఇన్‌స్ట్రక్టర్లు బాలు, వెంకటేష్, తిరుపతి, విష్ణు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ బద్దిపోచమ్మ అమ్మవారి బోనాల మహోత్సవం



**వేములవాడ, ఆగస్టు 9 (జనంసాక్షి):** వేములవాడ పట్టణంలో శ్రీ బద్దిపోచమ్మ అమ్మవారి బోనాల మహోత్సవాన్ని ఆదివారం నాయి బ్రాహ్మణ సంఘం వేములవాడ పట్టణ శాఖ ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహోత్సవంలో భాగంగా నాయి బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు, మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి మంగళ వాయిద్యాలు, శివసత్తుల శిగాలు, పోతురాజుల విన్యాసాల నడుమ బోనాలను నెత్తిన ఎత్తుకుని ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, పాడిపంటలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం వేములవాడ పట్టణ శాఖ బాధ్యులు, సభ్యులు, వర్కింగ్ కమిటీ ప్రతినిధులు,, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ దేవతలకు భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించిన పెయింటర్స్ అండ్ పీఓపీ వర్కర్స్ యూనియన్

**మెట్‌పల్లి, ఆగస్టు 9 (జనంసాక్షి):** మెట్‌పల్లి పట్టణంలోని మహిమగల తల్లి శ్రీ మహాలక్ష్మీదేవి, గ్రామ దేవతలైన పోచమ్మ, మైసమ్మ, తాతమ్మలకు మెట్‌పల్లి డివిజన్ పెయింటర్స్ అండ్ పీఓపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యూనియన్ అధ్యక్షుడు ఏశమేని గణేష్ ఆధ్వర్యంలో అమ్మవార్లకు ఒడి బియ్యం పోసి, యాటపిల్లలతో మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఏశమేని గణేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలపై గ్రామ దేవతల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని అమ్మవార్లను ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షుడు భూతా వినయ్, ఓడల రాకేష్, ప్రధాన కార్యదర్శి బిజనపల్లి మనోహర్, రైటర్ చౌదరి శివకుమార్,



జనగాం రమేష్, క్యాషియర్ మాతంగి శ్రావణ్, సంపత్, ఎరుబోతుల రాజయ్య, మా రాజశేఖర్, బజరంగ్ తడాస్, పొన్నాల వినయ్, సుంచు రాజు, దొమ్మటి నర్సగౌడ్, గడ్డం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామ సమస్యలపై మంత్రిని కలిసిన సర్పంచ్‌లు

**ముత్తారం, ఆగస్టు 9 (జనంసాక్షి):** ముత్తారం మండలంలోని పలు గ్రామాల సమస్యలు, అభివృద్ధి పనులపై ఆయా గ్రామాల సర్పంచ్‌లు తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును ఆదివారం మంత్రి కార్యాలయంలో కలిసి వివరించారు. మైదంబండ, హరిపురం, ధర్యాపూర్, కేశన్‌పల్లి, అడవిశ్రీరాంపూర్, జిల్లెలపల్లె, సీతంపేట, మచ్చుపేట గ్రామాల సర్పంచ్‌లు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, వ్యవసాయ పొలాలకు వెళ్లే రహదారుల అభివృద్ధి వంటి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా శ్రీపాద ప్రాజెక్టు-2 టీఎంసీ కెనాల్ ద్వారా అన్ని చెరువులకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌లు మంత్రిని విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న వివిధ అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు. గ్రామాల అభివృద్ధికి సంబంధించిన సమస్యలను పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి శ్రీధర్‌బాబు సర్పంచ్‌లకు హామీ



ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బియ్యని శివకుమార్, మెంగని సమత తిరుపతి, రాపెల్లి రాజయ్య, పెగడ తిరుమల కుమార్, అన్నపూర్ణ ఉపేందర్, ఇంద్ల కృష్ణవేణి సదానందం, గడ్డం రాజేశం, చిలువేరి జ్యోతి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల్లో స్నేహభావం పెంపొందించేలా వనభోజనాలు

**కరీంనగర్ లీగల్, ఆగస్టు 9 (జనంసాక్షి):** కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదుల కోసం ఆదివారం నాంపల్లి గుట్ట సమీపంలో వనభోజన కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ సెక్రటరీ చంద్రపాటి కిరణ్ కుమార్ మాట్లాడుతూ న్యాయవృత్తిలో నిత్యం తీరిక లేకుండా పనిచేసే న్యాయవాదులకు ఇలాంటి కార్యక్రమాలు ఆహ్లాదాన్ని, ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. వృత్తిపరమైన ఒత్తిడిని అధిగమించడంతో పాటు న్యాయవాదుల మధ్య పరస్పర స్నేహభావం, ఐక్యతను పెంపొందించేందుకు వనభోజనాలు దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఉత్సాహంగా పాల్గొని పరస్పరం ఆత్మీయంగా గడిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్, జనరల్ సెక్రటరీ



చంద్రపాటి కిరణ్ కుమార్, జాయింట్ సెక్రటరీ సుంకె దేవకిషన్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ బెజ్జంకి శ్రీకాంత్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఉపాధ్యాయుల కరుణశ్రీతో పాటు పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఘనంగా 66వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రాయికల్, ఆగస్టు 9 (జనంసాక్షి):** రాయికల్ పట్టణ కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద 66వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం జగిత్యాల జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు భీరం రాజేష్, జిల్లా యువజన నాయకులు మాట్లాడుతూ దేశంలో



యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో జగిత్యాల జిల్లాలో యువజన కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీరం రాజేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బలుసు సాయికుమార్, జగిత్యాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కర్నే భూమరెడ్డి, జగిత్యాల యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ బొద్దుల శివకుమార్, కో-ఆప్షన్ ఇర్ఫాన్, రాయికల్ పట్టణ యూత్ నాయకులు పడిగేల నరసింహ, కొత్తపెల్లి అరవింద్, ఇప్ప

యువతకు రాజకీయ, సామాజిక రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం యువజన కాంగ్రెస్ నిరంతరం పోరాడుతోందని తెలిపారు. యువతను చైతన్యవంతం చేస్తూ ప్రజాస్వామ్య విలువలను కాపాడటంతో పాటు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో

శ్రీకాంత్, కటకం సాయి, నివాస్, అబ్బాస్, రమేష్, సంజీవ్, కసావేని రాజేష్‌తో పాటు యువజన కాంగ్రెస్ నాయకులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, యువ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాయకత్వ లక్షణాలు పెంపొందించే వేదిక యూత్ కాంగ్రెస్



**వేములవాడ, ఆగస్టు 9 (జనంసాక్షి):** యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తూ భవిష్యత్ రాజకీయ నాయకత్వాన్ని తయారు చేసే బలమైన వేదిక యూత్ కాంగ్రెస్ అని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ అన్నారు. వేములవాడ పట్టణంలోని నంది చౌరస్తా వద్ద ఆదివారం జాతీయ యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆయన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోని పలువురు ముఖ్యమంత్రులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు తొలుత యూత్ కాంగ్రెస్‌లో పనిచేసి అంచెలంచెలుగా ఎదిగారని అన్నారు. రాజకీయ రంగ ప్రవేశానికి యూత్ కాంగ్రెస్ తొలిమెట్టు వంటిదని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి ఘన విజయం సాధించేలా యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ కేవలం రాజకీయ విభాగం మాత్రమే కాదని, యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తూ భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దే వేదిక అని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర విప్ ఆది శ్రీనివాస్ యువతను రాజకీయంగా ప్రోత్సహిస్తూ అవకాశాలు కల్పిస్తున్న తీరు అభినందనీయమని పేర్కొన్నారు. వారి మార్గదర్శకత్వంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో యూత్ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. నిరుద్యోగులు, విద్యార్థులు, ప్రజా సమస్యలపై యూత్ కాంగ్రెస్ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సంఘ స్వామి, పట్టణ అధ్యక్షురాలు తోట లహరి, సర్పంచులు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ నాగ మురళి, పలు మండలాల అధ్యక్షులు, కోఆర్డినేటర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు సందెల శశికుమార్, షేక్ ఇర్ఫాన్, బడుగు వంశీ, సంతోష్, ప్రదీప్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పీపుల్స్ హాస్పిటల్‌లో

## ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన



**ముస్తాబాద్, ఆగస్టు 9 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని పీపుల్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి భారీ స్పందన లభించింది. మండలంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు శిబిరానికి తరలివచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు. పీపుల్స్ హాస్పిటల్ నిర్వాహకులు చింతోజు శంకర్, రాజారాం, నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరం సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. హైదరాబాద్‌కు చెందిన పలువురు వైద్యులను ముస్తాబాద్‌కు తీసుకువచ్చి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు డాక్టర్ చింతోజు శంకర్ తెలిపారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. డాక్టర్ బాలకృష్ణ చెవి, ముక్కు, గొంతు సంబంధిత పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ మాధవి బాలకృష్ణ దంపతులు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత కళ్లద్దాలు, మందులు అందించారు. శస్త్రచికిత్స అవసరమైన వారిని సిద్దిపేటకు తీసుకెళ్లి ఆపరేషన్లు చేయిస్తామని తెలిపారు. శిబిరంలో కార్డియాలజిస్ట్ డాక్టర్ రాహుల్ సాయి, జనరల్ మెడిసిన్, న్యూరాలజీ వైద్యురాలు డాక్టర్ నిరోషా, జనరల్ సర్జరీ వైద్యులు సంతోష్, తేజస్వి, ఫ్యామిలీ ఫిజిషియన్ డాక్టర్ చింతోజు అర్చన వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీపుల్స్ హాస్పిటల్ నిర్వాహకులు చింతోజు రాజారాం, నారాయణ, బ్రహ్మం, ఆసుపత్రి కాంపౌండర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

- ఇతరులపై కించపరిచేలా పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు
- స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎం. శ్రీధర్ రెడ్డి



**ఉమ్మడి మేడిపల్లి, ఆగస్టు 9 (జనంసాక్షి):** సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపుల్లో బాధ్యతారహితంగా వ్యవహరిస్తూ ఇతరుల ప్రతిష్టకు భంగం కలిగించేలా పోస్టులు, సందేశాలు, వీడియోలు, ఫొటోలు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మేడిపల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎం. శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు. మేడిపల్లి, భీమారం మండలాల ప్రజలు, యువత, ప్రజాప్రతినిధులు సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలకు సంబంధించిన అంశాలపై సోషల్ మీడియాలో చర్చించే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలని తెలిపారు. వ్యక్తుల ప్రతిష్టకు భంగం కలిగించేలా తప్పుడు, అవమానకరమైన, నిరాధార సమాచారాన్ని ప్రచారం చేయడం, వ్యక్తిగత ఫొటోలు, వీడియోలు, కుటుంబ వివరాలు లేదా ఇతర వ్యక్తిగత సమాచారాన్ని వారి అనుమతి లేకుండా పోస్ట్ చేయడం, ఫార్వర్డ్ చేయడం చట్టపరమైన సమస్యలకు దారితీస్తుందని హెచ్చరించారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ తదితర సామాజిక మాధ్యమాల్లో వచ్చే తెలియని వార్తలు, పుకార్లు, సందేశాలను నిర్ధారణ లేకుండా ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దని సూచించారు. ఎవరినైనా బెదిరించడం, వేధించడం, అసభ్యకరమైన లేదా అవమానకరమైన వ్యాఖ్యలు చేయడం, ద్వేషపూరిత, రెచ్చగొట్టే కంటెంట్‌ను ప్రచారం చేయడం నేరమని పేర్కొన్నారు.

### "థింక్ బిఫోర్ యు పోస్ట్.. వెరిఫై బిఫోర్ యు ఫార్వర్డ్"


అనే సూత్రాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. "ఫార్వర్డ్ మాత్రమే చేశాను", "నా మెసేజ్‌లను ఎవరూ చూడరు" అని భావించవద్దని, సోషల్ మీడియా గ్రూపుల్లో జరిగే కార్యకలాపాలపై పోలీసులు నిఘా ఉంచుతారని తెలిపారు. సోషల్ మీడియాను బాధ్యతగా వినియోగిస్తూ ప్రజా శాంతి, సామాజిక సామరస్యాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్‌హెచ్‌ఓ ఎం. శ్రీధర్ రెడ్డి కోరారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



**మెట్‌పల్లి, ఆగస్టు 9 (జనంసాక్షి):** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామంలో శనివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదివాసీల జిల్లా ఉపాధ్యక్షుడు బంక శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బంక శ్రీనివాస్ మాట్లాడుతూ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా పోరాడాలని అన్నారు. ఆదివాసీల హక్కులు, భూములు, రిజర్వేషన్ల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోడు భూములు సాగు చేస్తున్న ఆదివాసీ రైతులకు పట్టాలు మంజూరు చేయాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరులకు మంజూరైన భూ పట్టాలను పరిశీలించి నిబంధనలకు విరుద్ధంగా ఉంటే రద్దు చేయాలని కోరారు. ఆదివాసీలకు రిజర్వేషన్ల విషయంలో అన్యాయం జరగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, ఉద్యోగ నియామకాల్లో తమకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సీమల గంగాధర్, సీమల శ్రీనివాస్, బంక శ్రీకాంత్, శంకర్, చింతూరి భీమలింగం, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పంచముఖ హనుమాన్ స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, ఆగస్టు 9 (జనంసాక్షి):** అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రం టొరెన్స్‌లో ఉన్న శ్రీ పంచముఖ హనుమాన్ టెంపుల్, రిలీజియస్ అకాడమీలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్, సిరిపురం ప్రసాద్‌తో కలిసి పంచముఖ హనుమాన్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నరసింహాచార్య చెరుకుపల్లి, మంథనికి చెందిన రామడుగు శ్రీరాములు అయ్యగారు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్ట మధూకర్, రఘువీర్ సింగ్‌లను ఆశీర్వదించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. మంథని ప్రాంతానికి చెందిన రామడుగు శ్రీరాములు అయ్యగారు అమెరికాలో ఆధ్యాత్మిక సేవలను కొనసాగిస్తూ శ్రీ పంచముఖ హనుమాన్ స్వామివారి ఆలయంలో భక్తులకు పూజా కార్యక్రమాలు, ధార్మిక సేవలు అందిస్తుండటం విశేషమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ ఆలయ విశిష్టత, అక్కడ నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. స్వామివారి ఆశీస్సులతో మంథని నియోజకవర్గ ప్రజలు, తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, ఆగస్టు 9 (జనంసాక్షి):** ఆషాఢ మాస బోనాల సందర్భంగా ఆదివారం హరిబౌలిలోని శ్రీ అక్కన్న మాదన్న ఆలయంలో అమ్మవార్లకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి తెలంగాణ రైతాంగం, ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.

# రుద్రంగిలో మాజీ ఎంపీటీసీ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం



**రుద్రంగి, ఆగస్టు 9 (జనంసాక్షి):** 2014-19 సంవత్సరానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం రుద్రంగిలో ఘనంగా నిర్వహించారు. ఈ సమ్మేళనానికి మాజీ ఎంపీటీసీ సభ్యులు తమ కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా సభ్యులు తమ పదవీకాలంలో చోటుచేసుకున్న అనుభవాలు, పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం ప్రస్తుతం ప్రజాసేవలో కొనసాగుతున్న మాజీ ఎంపీటీసీ సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమం ముగింపులో అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో తిప్పని శ్రీనివాస్, అంబటి గంగాధర్, చెన్నమనేని రాజేశ్వరరావు, చెలుకల తిరుపతి, వట్టెంల కనకయ్య, మదాసు వేణు, దేవరాజ్, మల్లేశం, సంతోష్, నర్సయ్య, శ్రవణ్, పావని, చిన్న రాజవ్వ, జెల్ల మంజుల తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా' అభియాన్ - విజయవంతం చేయాలి

◆ ప్రతి ఇంటి పై జాతీయ జెండా ఏగరాలి
◆ బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం పిలుపు



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 9 (జనంసాక్షి) :** ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా' అభియాన్ కార్యక్రమాన్ని కరీంనగర్ జిల్లాలో విజయవంతం చేసేందుకు తగిన కృషి చేయాలని, ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగిరేలా బిజెపి శ్రేణులు తగిన కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం పిలుపునిచ్చారు. "హర్ గర్ తిరంగా అభియాన్" ప్రోగ్రాం పురస్కరించుకుని బిజెపి మండల, జోన్ అధ్యక్షులతో, పార్టీ ముఖ్య నేతలతో ఆదివారం రోజున కరీంనగర్లోని శుభ మంగళ కన్వెన్షన్ హాల్లో సమావేశం జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా 'హర్ ఘర్ తిరంగా' అభియాన్ ప్రోగ్రామ్లు ఈ నెల 10 నుండి ప్రారంభం కానున్నాయన్నారు. మండల పార్టీల ఆధ్వర్యంలో తిరంగా కార్యక్రమాలను 'తిరంగా యాత్ర'లను విజయవంతంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. కుల, మత, వర్గాలకు అతీతంగా ప్రతి భారతీయుడు, విద్యార్థులు పెద్ద ఎత్తున భాగస్వామ్యమై స్వచ్ఛందంగా తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశం పై తమకున్న భక్తిభావాన్ని చాటుకోవడానికి ఇది సువర్ణావకాశమని పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందుగా, ఆగస్టు 12 నుంచి 14 వరకు మహాపురుషులు, స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలను శుద్ధి చేసి, స్మారక చిహ్నాల చుట్టూ ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని శ్రేణులను కోరారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో, ప్రతి కూడలిలో తిరంగా ర్యాలీలు, దేశభక్తి ప్రదర్శనలు, ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, ప్రతి పౌరుడిని మానసికంగా దేశంతో అనుసంధానించే ఒక గొప్ప సామాజిక ఉద్యమంగా ఈ కార్యక్రమం రూపాంతరం చెందిందని, ప్రతి ఏటా ఇది ఘనంగా జరుగుతోందని గుర్తుచేశారు. అనంతరం బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మేయర్ కోలగా ని శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, సీనియర్ నాయకులు, బాస సత్యనారాయణ రావు, కన్న బోయిన ఓదెలు మాట్లాడారు. కార్య క్రమం అనంతరం నూతన జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడవెంకటరెడ్డి, గుజ్జ శ్రీనివాస్ లతో పాటు జిల్లా ముఖ్యనేతలు, మండలాల, జోన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## పాడిపంటలతో కళకళలాడాలని ఎడపల్లి కట్ట మైశమ్మకు ప్రత్యేక పూజలు..

**ఎడపల్లి, ఆగస్టు 9 ( జనంసాక్షి ) :** రైతులు పాడిపంటలతో కళకళలాడాలని కోరుకుంటూ ఆదివారం ఎడపల్లి పెద్ద చెరువు రైతులు కట్ట మైసమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ మేరకు పెద్ద చెరువు ఆయకట్టు రైతులు మహిళలతో బోనాలు ఎత్తుకొని కట్ట మైశమ్మ వరకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.



## గ్రామ బస్టాప్‌లో మృత్యుకూపంగా మారిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

### పట్టించుకోని అధికారులు!



**సిరికొండ ఆగస్టు 09(జనం సాక్షి ):** నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం తాళ్ల రామడుగు గ్రామ బస్టాప్ సమీపంలో ప్రమాదకరంగా మారిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను అధికారులు పూర్తిగా విస్మరించడం పట్ల స్థానిక ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏళ్లుగా నిర్వహణ లేక ఈ ట్రాన్స్‌ఫార్మర్ తీవ్రంగా తుప్పు పట్టిపోయి, ఏ క్షణంలోనైనా పేలిపోయేలా లేదా విద్యుత్ షాక్‌కు గురయ్యేలా ఉంది. దాని చుట్టూ పిచ్చిమొక్కలు, ముళ్లపొదలు దట్టంగా పెరిగిపోవడంతో క్రిమికీటకాలు, పాములకు నిలయంగా మారింది. ప్రతిరోజూ ఈ బస్టాప్ వద్ద విద్యార్థులు, మహిళలు, ప్రయాణికులు నిరీక్షిస్తుంటారు. రోడ్డు పక్కనే, నడిచే దారికి అత్యంత సమీపంలోనే ఈ తుప్పు పట్టిన ట్రాన్స్‌ఫార్మర్ ఉండటం వల్ల ఎప్పుడే ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. వర్షాకాలం కావడంతో నేల అంతా తడిగా ఉండి, విద్యుత్ ప్రసారమయ్యే ప్రమాదం మరిన్ని రెట్లు పెరిగింది. పలుమార్లు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించి నప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం గమనార్హం. ఏదైనా పెద్ద ప్రమాదం జరిగి ప్రాణనష్టం సంభవించే వరకు అధికారులు వేచి చూస్తారా? అని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ఈ ట్రాన్సఫార్మర్ ఊరు సిటీ లైట్లది కానీ ఈ ట్రాన్ఫార్మర్ నుండి ఆరు వ్యవసాయానికి మోటర్ లు ఫ్రీగా నడుస్తున్నాయి. కానీ ట్రాన్ఫార్మర్ ను పట్టించుకునే నాధుడు లేడు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, బస్టాప్ వద్ద ప్రమాదకరంగా మారిన ఈ తుప్పు పట్టిన ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించి, కొత్తది ఏర్పాటు చేయాలని, లేదా సురక్షితమైన ప్రదేశానికి తరలించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. చుట్టూ ఉన్న పొదలను తొలగించి, రక్షణ కంచె (ఫెన్సింగ్) ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## నవాబుపేట రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు

◆ పెద్ద ఎత్తున హాజరైన బంధుమిత్రులతో కలిసి ప్రత్యేక పూజలు
◆ ఐక్యమత్యంతో రెడ్డి సంఘం అభివృద్ధికి కృషి..



**చిగురుమామిడి ఆగస్టు 9 (జనంసాక్షి):** చల్లగా చూడో పోచమ్మ తల్లో అంటూ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాల మహోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడప నుండి మహిళలు నెత్తిన బోనం ఎత్తుకొని డప్పు చప్పుళ్ళు,శివ సత్తుల పూనకాలు,యువకుల కేరింతలు,బైండ్ల వారి నృత్యాల మధ్య గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధి కురిసి పంటలు బాగా పండాలని,ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. రెడ్డి సంఘం సభ్యులంతా ఐక్యమత్యంతో ఉంటూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని భవిష్యత్తులో మరింత వైభవంగా బోనాల పండుగను నిర్వహిస్తామని రెడ్డిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు సంధి శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యక్షులు దేవసాని శ్రీనివాస్ రెడ్డి,కార్యదర్శి గుర్రాల శ్రీనివాస్ రెడ్డి,కోశాధికారి కాంతాల అజేందర్ రెడ్డి,పాలకవర్గ సభ్యులు కంది లక్ష్మారెడ్డి, ఇనుగాల ఐలారెడ్డి,జగ్గారెడ్డి,కంతాల శ్రీధర్ రెడ్డి,దొనపాటి కృష్ణారెడ్డి,కూతురు చంద్రారెడ్డి,కూతురు ప్రభాకర్ రెడ్డి,పాకాల రాజిరెడ్డి,సంధి రాంరెడ్డి,గ్రామ ఉపసర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,కూతురు శరబద్దన్ రెడ్డి,కాంతాల చిన్నవెంకటరెడ్డి,కూతురు రవీందర్ రెడ్డి,కూతురు సంపత్ రెడ్డి,ప్రముఖ సివిల్ కాంట్రాక్టర్ దేవసాని కిరణ్ కుమార్ రెడ్డి,హుస్నాబాద్ కిసాన్ సెంటర్ ఓనర్ కాంతాల రాజేందర్ రెడ్డి,చింతల భరత్ రెడ్డి,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 66వ భారతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మల్యాల ఆగస్టు 9 (జనం సాక్షి)** 66వ భారతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శనిగారపు తిరుపతి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తా సోనియ గుడి వద్ద ఆదివారం యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్,చొప్పదండి నియోజకవర్గం కృష్ణారెడ్డి, దారం ఆదిరెడ్డి,వెల్మ లక్ష్మారెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క అనిల్,మ్యాక లక్ష్మణ్, నాగుల పేట సంజీవ్,ముత్యం రెడ్డి,మరాటి సత్తయ్య, కొల్లూరి గంగాధర్,దిండు ప్రవీణ్,కోరేపు వెంకటేష్, చెవుల మద్ది శ్రీనివాస్,సతీష్ రెడ్డి,జంగిలి హనుమంతు,నిరంజన్ రెడ్డి,శ్రీ కోటి శ్రీకాంత్,పట్టణ అధ్యక్షుడు కటకం వినయ్,అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, దూస వెంకన్న,కటుకూరి సురేష్,గడి అనిల్, ముప్పారపు సాగర్,మర్రి లక్మన్,మ్యాక సాయి,మేక మనోజ్,మనోజ్ క్రాంతి,జాఫర్,రమేష్,విగ్నేష్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి పట్టణ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షుడిగా సబ్బాని కృష్ణ హరి.. ప్రధాన కార్యదర్శిగా గుర్రపు నరసింహస్వామి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 9 (జనం సాక్షి )** కామారెడ్డి పట్టణ పద్మశాలి సంఘం 2026?29 కాలానికి నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఎన్నుకున్నారు. ఎన్నికల్లో అధ్యక్షుడిగా సబ్బాని కృష్ణ హరి, ప్రధాన కార్యదర్శిగా గుర్రపు నరసింహస్వామి, కోశాధికారిగా అల్వాల గోపాల్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా అల్వాల సతీష్, దూస వెంకటస్వామి, పడిగే శ్రీనివాస్, కైరంకొండ రమేష్ ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా నక్క శ్రీనివాస్, బండమీది రాజేశం, జోర్రిగల నరసయ్య, మామిడాల వెంకటస్వామిలను సభ్యులు ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో మొత్తం 899 మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నూతనంగా ఎన్నికైన పద్మశాలి సంఘ కార్యవర్గానికి సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. సంఘ అభివృద్ధికి నూతన కార్యవర్గం కృషి చేయాలని ఆకాంక్షించారు.





## కొత్తపల్లి ఆర్ఎంపీ, పీఎంపీ నూతన కార్యవర్గం ఎన్నిక

**కొత్తపల్లి, ఆగస్టు 9 ( జనం సాక్షి )**

కొత్తపల్లి మండల ఆర్ఎంపీ, పీఎంపీ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మల్లాపూర్‌లోని ఆర్ఎంపీ, పీఎంపీ కార్యాలయంలో మండల గౌరవ అధ్యక్షుడు, యూనియన్ ఫౌండర్ కొమ్ము గణేష్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. మండలంలోని ఆర్ఎంపీ, పీఎంపీ సభ్యుల సమక్షంలో జరిగిన ఎన్నికల్లో సభ్యుల ఏకాభిప్రాయంతో అధ్యక్షుడిగా సంపతి స్వామి, ప్రధాన కార్యదర్శిగా కంచర్ల వెంకట రమణాచారి, ట్రెజరర్‌గా పర్లపల్లి రాజమౌళిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మిగతా కార్యవర్గ సభ్యులను వచ్చే నెలలో ఎన్నుకుని, అనంతరం ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించనున్నట్లు కొమ్ము గణేష్ తెలిపారు. కార్యక్రమంలో సింహాచలం మారుతి, కాంరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎనగందుల సురేష్, వడ్లకొండ నరేష్‌గౌడ్, మంగు రామచంద్రుతో పాటు కొత్తపల్లి మండల ఆర్ఎంపీ, పీఎంపీ సభ్యులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి..

### - ఏడుగురు పేకాటరాయుళ్లు అరెస్ట్..




అంతర్గాం, జనంసాక్షి :

పెద్దపెల్లి జిల్లా అంతర్గాం పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దంపేట గ్రామంలో డబ్బులు పందెంగా పెట్టి మూడు ముక్కల పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాలతో టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ నేతృత్వంలో, ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలోని నార్కోటిక్/టాస్క్‌ఫోర్స్ సిబ్బంది శనివారం పేకాట స్థావరంపై దాడి నిర్వహించారు. ఈ దాడిలో డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్న ఏడుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.14,730 నగదు, 52 పేకముక్కలు,6 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

**పట్టుబడిన నిందితుల వివరాలు:**

ఎన్టీపీసీకి చెందిన ధర్మాజీ లక్ష్మణ్, పెద్దంపేటకు చెందిన లాయిశెట్టి మహేష్, రామగుండం కు చెందిన బంగారి నారాయణ, అంతర్గాం కు చెందిన ఆదిచర్ల శివసాయి, పెద్దంపేటకు చెందిన మెరుగు వెంకటస్వామి, రామగుండంకు చెందిన మాచర్ల ఆకాష్, మంథని కి చెందిన ఆసర్ల మల్లేష్ పట్టుబడిన వారిలో ఉన్నారు,వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న రూ.14,730 నగదు, 52 పేకముక్కలు,6 సెల్‌ఫోన్లను తదుపరి కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు అంతర్గాం పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడటం, నిర్వహించడం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## ఘనంగా బంజారా తీజ్ పండుగ

**సిరికొండ, ఆగస్టు 9 (జనం సాక్షి):**

బంజారా సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే తీజ్ పండుగ వేడుకలను సిరికొండ మండలంలోని మెట్టు మర్రి తండాలో గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. బంజారా సమాజంలో తీజ్ పండుగకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. మహిళలు సంప్రదాయ పద్ధతిలో తీజ్ పూజలు నిర్వహిస్తూ, కుటుంబ సభ్యుల సుఖసంతోషాలు, ఆరోగ్యం, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని ఆకాంక్షిస్తూ వేడుకలు జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతి, ఉపసర్పంచ్ గోప్యా నాయక్, మాజీ ఉపసర్పంచ్ జగన్, మాజీ సర్పంచ్ మంజుల బాల్‌సింగ్, వీడీసీ సభ్యులు పంతులు, సంతోష్, హరిసింగ్, శంకర్, బాద్యా నాయక్, రాంజీ, మోహన్ నాయక్‌తో పాటు గ్రామ పెద్దలు, మహిళలు, యువత, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## బ్రిడ్జి పనులు నత్తనడక..

### మట్టి రోడ్డు తొలగింపుపై వివాదం..

**గంభీరావుపేట ఆగస్టు 9 (జనంసాక్షి);**

గంభీరావుపేట: రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రం?లింగన్నపేట గ్రామాల మధ్య మానేరు వాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులు నాలుగేళ్ల గడుస్తున్నా నత్తనడకన సాగుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తికాకపోవడంతో తాత్కాలికంగా మట్టి రోడ్డు ఏర్పాటు చేసి రాకపోకలు కొనసాగిస్తున్నారు. మానేరు ప్రాజెక్టు మత్తడి దూకే అవకాశం ఉండటంతో ఈ మట్టి రోడ్డు కొట్టుకుపోకుండా కాంట్రాక్టర్ జేసీబీ, ట్రాక్టర్ల సహాయంతో మట్టిని తొలగించేందుకు ప్రయత్నించారు. దీంతో గ్రామస్తులు మట్టి రోడ్డు ఎవరి అనుమతితో తొలగిస్తున్నారని ప్రశ్నించారు..అధికారుల లిఖితపూర్వక అనుమతి చూపించాలని కోరగా, అలాంటి అనుమతి లేకపోవడంతో మట్టి తొలగింపు పనులను నిలిపివేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండ రమేష్ కాంట్రాక్టర్, సూపర్‌వైజర్‌ను ప్రశ్నించారు. నాలుగేళ్లుగా బ్రిడ్జి పనులు పూర్తి చేయకుండా నత్తనడకన సాగిస్తున్నారని, వాగు ఉధృతి పెరిగే సమయంలో తాత్కాలిక మట్టి రోడ్డును తొలగించడం సరికాదని బండ రమేష్ అన్నారు. వెంటనే బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేసి ప్రజలకు శాశ్వత రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

## మహంకాళి అమ్మవారికి బోనాలు సమర్పించిన గౌడ కులస్తులు..



**గంభీరావుపేట ఆగస్టు 9 జనంసాక్షి;**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో స్థానిక గౌడ సంఘం ఆధ్వర్యంలో మహంకాళి అమ్మవారి బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు.

## ఎరాజ్ పల్లిలో ఘనంగా బోనాలు

**బోధన్, ఆగస్టు 9 ( జనంసాక్షి ) :**

బోధన్ మండలం ఎరాజ్ పల్లి గ్రామంలో ఆదివారం బోనాల పండుగను ఉదయగిరి మహరాజ్ మిథిలేష్ పంతులు మంత్రోచ్చారణల మధ్య సర్పంచ్ దేవదాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గ్రామంలోని ప్రతి ఇంటి నుండి బోనాలను తీసుకొని వచ్చిన మహిళలు అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవదాస్ గౌడ్, ఉపసర్పంచ్ పవన్, మాజీ సర్పంచ్ సంజీవ్ రెడ్డి, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## ఉద్యమాల పురిటిగడ్డ కరీంనగర్ తెలంగాణలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా జనసేన

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 9, ( జనం సాక్షి )**

ఉద్యమాలకు పురిటిగడ్డగా నిలిచిన కరీంనగర్ నుంచే తెలంగాణలో జనసేనను ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా బలోపేతం చేయాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని వాసర గార్డెన్స్‌లో కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గం ఆధ్వర్యంలో జనసేన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర ముఖ్య నాయకులు నేమురి శంకర్ గౌడ్, రామ్ తల్లూరి, ఆర్.కే. సాగర్, మచ్చ సుధాకర్, కరీంనగర్ పార్లమెంటరీ కో-ఆర్డినేటర్ డాక్టర్ బండారి రాజ్‌కుమార్, డాక్టర్ కృష్ణప్రియ పాల్గొన్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడం, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించడం, జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంపై చర్చించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కందుల రాజిరెడ్డి, కాస రాజు పటేల్, అజయ్ బబ్బు, పెంటల మహేష్, మొగిలిపాలెం రమేష్, సంజీవ్, చల్ల శివారెడ్డి, చిట్టి ఉదయ్‌కుమార్ రెడ్డి, తగరపు శ్రీనివాస్, వీర్ల శ్రీనివాస్‌రావు, పొన్నాల తిరుపతి, పాతూరి వేణుగోపాల్‌రెడ్డి, జంగ మహేష్, కందికట్ల స్వరూప, గుండ శకుంతల, మహదేవ్ రాజ్‌కుమార్, రేగుల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్టు మర్రి తండాలో ఘనంగా బంజారా తీజ్ పండుగ

**సిరికొండ, ఆగస్టు 9 (జనం సాక్షి):**



బంజారా సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే తీజ్ పండుగ వేడుకలను సిరికొండ మండలంలోని మెట్టు మర్రి తండాలో గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. బంజారా సమాజంలో తీజ్ పండుగకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. మహిళలు సంప్రదాయ పద్ధతిలో తీజ్ పూజలు నిర్వహిస్తూ, కుటుంబ సభ్యుల సుఖసంతోషాలు, ఆరోగ్యం, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని ఆకాంక్షిస్తూ వేడుకలు జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతి, ఉపసర్పంచ్ గోప్యా నాయక్, మాజీ ఉపసర్పంచ్ జగన్, మాజీ సర్పంచ్ మంజుల బాల్‌సింగ్, వీడీసీ సభ్యులు పంతులు, సంతోష్, హరిసింగ్, శంకర్, బాద్యా నాయక్, రాంజీ, మోహన్ నాయక్‌తో పాటు గ్రామ పెద్దలు, మహిళలు, యువత, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా క్విట్ఇండియా వారోత్సవాలు..

**గోదావరిఖని, జనంసాక్షి :**



తెలంగాణ గాంధీ స్మారక నిధి హైదరాబాద్,నేషనల్ యూత్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో 84వ క్విట్ ఇండియా వారోత్సవాలు 9 నుండి 15 ఆగష్టు వరకు వివిధ జిల్లాలలో నిర్వహించనున్నారు. ప్రారంభ కార్యక్రమాన్ని విశ్వభారతి విద్యా సంస్థల ప్రాంగణంలో సంస్థ చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ప్రారంభించారు. కార్యక్రమానికి రాష్ట్ర ఎన్‌వైపీ అధ్యక్షులు కె.యాదవరాజు అధ్యక్షత వహించగా ..ఇందులో పాఠశాల సిబ్బంది, విద్యార్థిని,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వ్యాసరచన,వ్యక్తిత్వ పోటీలు నిర్వహించి బహుమతులను అందించారు. అదేవిధంగా గాంధీజీ సాహిత్యాన్ని ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ముఖ్యఅతిథి ప్రసంగిస్తూ ఆనాడు దేశ స్వాతంత్రం కోసం మహాత్మాగాంధీ అహింస సిద్ధాంతంతో భారతదేశాన్ని ఒకతాటిపై నడిపిస్తూ చివరిగా 1942 ఆగస్టు 9న బాంబేలో వారు క్విట్ ఇండియా ఉద్యమాన్ని నిర్వహించారన్నారు. 80 సంవత్సరాలు గడిచిన ఇంకా ఈ దేశంలో దారిద్ర్యం ,నిరుద్యోగం, సాంఘిక అసమానతలు ,కులమత ద్వేషాలు, రగులుతూనే ఉన్నాయన్నారు. దేశభక్తి గేయాలతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమం వారం రోజులపాటుగా వివిధ జిల్లాలలో నిర్వహిస్తున్నట్టుగా యాదవరాజు పేర్కొన్నారు. శాంతియుత-అహింసా సిద్ధాంతాలను. అనంతరం పిల్లలకు ఉచితంగా గాంధీజీ సాహిత్యాన్ని పంపిణీ చేశారు.

# రాజ్యాంగ వ్యతిరేక రోస్టర్ విధానాన్ని రద్దు చేసే వరకు పోరాడాలి : పి. శంకర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 9 (జనం సాక్షి)**
ఉద్యోగ నియామకాలలో మాలలకు అన్యాయం జరుగుతోందని ఆరోపిస్తూ, రాజ్యాంగ వ్యతిరేకమైన రోస్టర్ విధానాన్ని రద్దు చేసే వరకు సంఘటితంగా పోరాడాలని మాలల కోఆర్డినేషన్ ఫోరం రాష్ట్ర నాయకులు పి. శంకర్ పిలుపునిచ్చారు. ఆదివారం కామారెడ్డిలోని వశిష్ట డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కామారెడ్డి జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు.రోస్టర్ విధానం కారణంగా ఉద్యోగ నియామకాలలో మాలలకు అన్యాయం జరుగుతోందని శంకర్ అన్నారు. ఈ విధానానికి వ్యతిరేకంగా గ్రామ గ్రామాన ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ అనంతరం అమలు చేస్తున్న విధానం వల్ల మాలలకు తీరని అన్యాయం జరుగుతోందని, దీనిని వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర నాయకురాలు బండ శకుంతల మాట్లాడుతూ మాల జాతి మేల్కొని తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను సాధించు కునేందుకు మాలలంతా సంఘటితంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును ఎట్టి పరిస్థితు ల్లోనూ అమ్ముకోవద్దని సమావేశంలో ప్రమాణం చేయించారు. రాష్ట్ర నాయకులు తిరుపతయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం గ్రామ గ్రామాన రాజ్యాంగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఉద్యోగ నియామకాలలో ఎదురవుతున్న సమస్యలను అధిగమించడంతో పాటు మాలల ఆర్థిక అభివృద్ధికి వ్యాపార రంగంలోకి కూడా అడుగు పెట్టాలని సూచించారు.




**కామారెడ్డి జిల్లా కన్వీనర్‌గా ధర్మపురి ఎన్నిక**
సమావేశంలో మాలల కోఆర్డినేషన్ ఫోరం కామారెడ్డి జిల్లా కన్వీనర్‌గా ధర్మపురిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులుగా పెరుమండ్ల బుల్లెట్, రమేష్, స్వామి, సుతారి సుధాకర్, జగన్, నరసింహులు, రాజలింగం, దాసరి రాజు తదితరులను ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో బాబు, నరేందర్, రవితేజ, రాము, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఎం ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# 130 మంది విద్యార్థులకు రూ.13 లక్షల స్కాలర్‌షిప్‌లు పంపిణి

**❑ప్రతి విద్యార్థి గొప్పగా ఆలోచించి మంచి క్రమశిక్షణతో మెలిగాలి**
**❑మంచి వ్యక్తిత్వం కలిగి ఉండాలి**
**పోలీస్ కమిషనర్ వెల్లడి**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 9 జనం సాక్షి :**
విద్యార్థుల విద్యాభివృద్ధికి ఆర్థిక ప్రోత్సాహం అందిస్తూ ప్రతిభావంతులైన విద్యార్థులను ఉన్నత విద్య వైపు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఎం ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని అమ్మావెంచర్‌లో గల ఎస్ ఆర్ కె ఫంక్షన్ హాల్‌లో ఘనంగా స్కాలర్‌షిప్‌ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన 130 మంది విద్యార్థులను గుర్తించి , ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున మొత్తం రూ.13 లక్షల విలువైన స్కాలర్‌షిప్‌లను అందజేశారు. విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులను అధిగమించి తమ చదువును కొనసాగించేందుకు ఈ స్కాలర్‌షిప్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు.




**విద్యార్థులు పెద్ద కలలు కనాలి: పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య**
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, జీవితంలో విజయం సాధించాలంటే లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దానిని సాధించే వరకు నిరంతరం కష్టపడాలని సూచించారు.ఎం ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి , వారు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలనే ఆశయంతో స్కాలర్‌షిప్‌లు అందించడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి ప్రోత్సాహం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు, మరింత కష్టపడి చదివేందుకు ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు.విద్యార్థులు "ఆతీవజీఎ ఃతిణ" అనే సూత్రంతో పెద్ద లక్ష్యాలను ఏర్పరచుకోవాలని ,ఆ లక్ష్యాలను సాధించేందుకు క్రమశిక్షణ , పట్టుదల , సమయపాలన మంచి వ్యక్తిత్వం , నైతిక విలువలు ఎంతో అవసరమని సూచించారు.ప్రస్తుత కాలంలో విద్యార్థులపై మొబైల్ ఫోన్ల ప్రభావం ఎక్కువగా ఉందని పేర్కొంటూ , మొబైల్ ఫోన్‌కు బానిస కావద్దని సూచించారు. మొబైల్ ఫోన్‌ను అవసరమైన సమాచారం, విద్యాభ్యాసం కోసం మాత్రమే సద్వినియోగం చేసుకోవాలని , సమయాన్ని వృథా చేసే విధంగా సోషల్ మీడియా తదితరాలకు అలవాటు పడకూడదని హితవు పలికారు.చదువుతో పాటు విద్యార్థులు మంచి వ్యక్తిత్వాన్ని , నడవడికను , క్రమశిక్షణను అలవర్చుకోవాలని అన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో తమ కుటుంబానికి , సమాజానికి , దేశానికి ఉపయోగపడే బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ప్రస్తుతం అందుకుంటున్న ఈ స్కాలర్‌షిప్‌ను కేవలం ఆర్థిక సహాయంగా కాకుండా, తమపై ఉంచిన నమ్మకంగా భావించి మరింత పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు.

**భవిష్యత్తులో ఇతరులకు సహాయం చేసే స్థాయికి ఎదగాలి: శివారెడ్డి**
ఎం ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు,నవీపేట వాస్తవ్యులు శివారెడ్డి మాట్లాడుతూ , గత ఐదు సంవత్సరాలుగా ఎం ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి చదువుకు కొంతమేర అండగా నిలవాలనే ఉద్దేశంతో స్కాలర్‌షిప్‌లను అందిస్తున్నామని చెప్పారు.ఈ స్కాలర్‌షిప్‌లు అందుకున్న విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత విద్యను అభ్యసించి, జీవితంలో మంచి స్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షించారు.ప్రస్తుతం విద్యార్థులు తాము అందుకుంటున్న సహాయాన్ని భవిష్యత్తులో గుర్తుంచుకుని, తాము ఉన్నత స్థాయికి ఎదిగిన తర్వాత తమలాంటి అవసరం ఉన్న ఇతర విద్యార్థులకు కూడా సహాయం చేసే స్థాయికి ఎదగాలని సూచించారు.విద్యార్థులు జీవితంలో ఎంత ఉన్నత స్థాయికి వెళ్లినా తమను చదివించిన తల్లిదండ్రులను, విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఎప్పటికీ మరిచిపోకూడదని శివారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ కో-ఫౌండర్ శిరీష ,టౌన్ 4 ఎస్.ఐ పి సాయన్న,ట్రస్ట్ సభ్యులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా భక్తిశ్రద్ధలతో తీజ్ వేడుకలు..

**ఆర్మూర్,ఆగస్టు 9(జనంసాక్షి):**
ఆర్మూర్ నియోజకవర్గంలోని మాక్లూర్ మండలం అమ్రాద్ తండాలో తీజ్ వేడుకలను గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు.గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలోని సేవాలాల్ మహారాజ్,జగదంబ భవాని ఆలయంలో దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవతలను నమ్మిన భక్తులు కోరిన కోర్కెలు తెర్చే కొంగుబంగారంగా కొలిచారుతీజ్ పండగను గ్రామంలో గ్రామస్థులు భక్తి శ్రేద్దాల మధ్య తొమ్మిది రోజులు పాటు జరిపారు.తిజ్ పండగ సందర్బంగా పుట్ట మన్ను తెచ్చి గోధుమలు, శనగలను మట్టిలో వేసి తొమ్మిదిరోజులు గుడిలో ఉంచుతారు.గౌరీ,గౌర వివాహ వేడుకల ప్రాధాన్యతాను మహిళలకు వివరిస్తూ,సితల్ చివరి రోజు తీజ్ కార్యక్రమం నిర్వహిస్తారు.గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ నందిని సంతోష్ మాట్లాడుతూ పెండ్లి కానీ వయసు వారికి మంచి భర్త దొరకాలని,పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.అనంతరం తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.సాంప్రదాయపద్ధంగా మహిళలకు ఆచార వ్యవహారాలపై అవగాహన కల్పిస్తారు.గ్రామస్తులు అందరూ ఊరేగింపుగా చివరి తొమ్మిదవ రోజు మహిళలు తీజ్ నెత్తిన పెట్టుకొని సమీపంలోని నీటి ప్రవాహంలో వేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. గ్రామస్తులు భక్తిశ్రద్ధల మధ్య పూజలు నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మలవత్ నందిని సంతోష్,గ్రామ నాయకుడు మోతిలాల్ నాయక్,గణేష్ నాయక్, మాజీ సర్పంచ్ మేగవత్ కిషన్ లాల్, బంజా?రా పెద్ద మనుషు?లు?, మహిళలు పాల్గొన్నారు.

# తక్షణ స్పందనతో రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టును తొలగించిన పిట్లం పోలీసులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 9 (జనంసాక్షి)**
బాన్సువాడ?పిట్లం ప్రధాన రహదారిలోని చిల్లర్గి గేట్ సమీపంలో రోడ్డుకు అడ్డంగా చెట్టు పడినట్లు సమాచారం అందుకున్న వెంటనే పిట్లం పోలీసులు తక్షణమే స్పందించారు.
పిట్లం ఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది నవీన్, పండరి, సాయిలు ఘటనాస్థలికి చేరుకుని రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టును తొలగించారు. అనంతరం వాహన రాకపోకలకు అంతరాయం లేకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి రహదారిని పూర్తిగా క్లియర్ చేశారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, రహదారి భద్రతకు ప్రాధాన్యతనిస్తూ పోలీసులు వెంటనే చర్యలు చేపట్టడంపై స్థానికులు అభినందించారు.

# లింగంపల్లిలో సుస్థిర గ్రామీణాభివృద్ధికి శ్రీకారం

**సదాశివనగర్ ఆగస్టు 9 (జనంసాక్షి):**
సదాశివనగర్ మండలం లింగంపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ టేక్రియాల లావణ్య-రమేష్ నేతృత్వంలో లింగంపల్లి, కరడ్‌పల్లి గ్రామాల్లో 'వీ హీల్ ది ఎర్త్?ప్లానెట్ రన్స్?అగ్రో టూరిజం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కామారెడ్డి సర్క్యులర్ స్మార్ట్ క్లస్టర్ ద్వారా సుస్థిర వ్యవసాయం, ఏఐ ఆధారిత ఆధునిక వ్యవసాయం, నైపుణ్య విద్య, ఫుడ్ ప్రాసెసింగ్, రైతు?మహిళా పారిశ్రామికవేత్తల ప్రోత్సాహం, అగ్రో టూరిజం, గ్రామీణ ఉపాధి కల్పనపై దృష్టి సారించనున్నట్లు తెలిపారు. గ్రామీణ విద్యార్థులకు 45 రోజుల ఏఐ ఛాలెంజ్‌తో పాటు వృత్తి విద్య, ఇంటర్న్‌షిప్‌లు, 'ఎర్న్ వైల్ యూ లెర్న్' అవకాశాలను అందించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లోనే విద్య, ఉపాధి, వ్యాపార అవకాశాలను అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు.





## పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి..

### - ఏడుగురు పేకాటరాయుళ్లు అరెస్ట్..

అంతర్గాం, జనంసాక్షి :

పెద్దపెల్లి జిల్లా అంతర్గాం పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దంపేట గ్రామంలో డబ్బులు పందెంగా పెట్టి మూడు ముక్కల పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాలతో టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ నేతృత్వంలో, ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలోని నార్కోటిక్/టాస్క్‌ఫోర్స్ సిబ్బంది శనివారం పేకాట స్థావరంపై దాడి నిర్వహించారు.ఈ దాడిలో డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్న ఏడుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుంచి రూ.14,730 నగదు, 52 పేకముక్కలు,6 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

**పట్టుబడిన నిందితుల వివరాలు:**

ఎన్టీపీసీకి చెందిన ధర్మాజీ లక్ష్మణ్, పెద్దంపేటకు చెందిన లాయిశెట్టి మహేష్, రామగుండం కు చెందిన బంగారి నారాయణ, అంతర్గాం కు చెందిన ఆదిచర్ల శివసాయి, పెద్దంపేటకు చెందిన మెరుగు వెంకటస్వామి, రామగుండంకు చెందిన మాచర్ల ఆకాష్, మంథని కి చెందిన ఆసర్ల మల్లేష్ పట్టుబడిన వారిలో ఉన్నారు,వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న రూ.14,730 నగదు, 52 పేకముక్కలు,6 సెల్‌ఫోన్లను తదుపరి కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు అంతర్గాం పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు.డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడటం, నిర్వహించడం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## ఘనంగా బంజారా తీజ్ పండుగ

**సిరికొండ, ఆగస్టు 9 (జనం సాక్షి):**

బంజారా సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే తీజ్ పండుగ వేడుకలను సిరికొండ మండలంలోని మెట్టు మర్రి తండాలో గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. బంజారా సమాజంలో తీజ్ పండుగకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. మహిళలు సంప్రదాయ పద్ధతిలో తీజ్ పూజలు నిర్వహిస్తూ, కుటుంబ సభ్యుల సుఖసంతోషాలు, ఆరోగ్యం, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని ఆకాంక్షిస్తూ వేడుకలు జరుపుకుంటారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతి, ఉపసర్పంచ్ గోప్యా నాయక్, మాజీ ఉపసర్పంచ్ జగన్, మాజీ సర్పంచ్ మంజుల బాల్‌సింగ్, వీడీసీ సభ్యులు పంతులు, సంతోష్, హరిసింగ్, శంకర్, బాద్యా నాయక్, రాంజీ, మోహన్ నాయక్‌తో పాటు గ్రామ పెద్దలు, మహిళలు, యువత, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మెండోర గ్రామంలో ఘనంగా గౌడ సంఘం వారి బోనాల పండుగ

**భీంగల్ రూరల్, ఆగస్టు 9(జనం సాక్షి)**



భీంగల్ మండలం మెండోర గ్రామంలో ఆదివారం రోజున గౌడ సంఘం వారు బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు ఓల్లాల మల్లేష్ గౌడ్, పుప్పు ఇంటి వద్ద నుండి బోనాలను డప్పు చప్పుళ్ళతో ఊరేగింపుగా గ్రామ దేవత పొచ్చమ్మ ఆలయానికి తీసుకెళ్ళి,అత్యంత భక్తి శ్రద్ధలతో నైవేద్యాలను సమర్పించి గ్రామ దేవతలను పూజించారు.బోనాల ఊరేగింపులో కుల సంఘ పెద్దలు సుందరగిరి ప్రేమ గౌడ్, వాల్గోట్ బావన్న, ఓల్లాల మల్లేష్ గౌడ్, నిమ్మల రాజేశ్వర్ గౌడ్, ఓల్లాల రాంచందర్ గౌడ్, సుద్దగోని నారాయణ గౌడ్, జోగాన్పల్లి గంగాధర్ గౌడ్, పార్వతి శ్రీనివాస్ గౌడ్, బొడిగే లింబాద్రి గౌడ్, పొన్నం రాజు గౌడ్, వాల్గోట్ శ్రీకాంత్ తదితర కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా గ్రామంలోని అన్ని కుల సంఘాల వారు ఐకమత్యంతో, సంబరంగా బోనాల పండుగను వైభవంగా జరుపున్నారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాన్ని ప్రతిబింబించే పండగ బోనాల పండుగ. వర్షాలు సమయానికి కురిసి, పంటలు సమృద్ధిగా పండాలని, సుఖశాంతులతో జీవించాలని రాష్ట్రంలోని ప్రజలు ఈ పండగను జరుపుకొని గ్రామ దేవతలను భక్తి శ్రద్ధలతో పూజిస్తారు.

## ముషీర్ నగర్‌లో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

**సిరికొండ , ఆగస్టు 9 (జనంసాక్షి):**



ముషీర్ నగర్ గ్రామంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన ఉద్యమ వీరుడు, ఆదివాసీల ఆశాజ్యోతి కొమరం భీం చిత్రపటానికి నివాళులర్పించారు. 'జల్, జంగల్, జమీన్' నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం కొమరం భీం చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. ఆయన స్ఫూర్తితో ఆదివాసీల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ ధోని మోహన్ మాట్లాడుతూ.. ఆదివాసీల హక్కులను గౌరవించడం, వారి సమస్యలపై ప్రపంచవ్యాప్తంగా అవగాహన కల్పించడం, వారి సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించడం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో 1982లో ఆదివాసీల సమస్యలపై తొలి సమావేశం నిర్వహించారని, అనంతరం ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఆదివాసీ ప్రజలు విద్య, వైద్యం, ఉపాధి తదితర రంగాల్లో అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని, వారి హక్కుల పరిరక్షణతో పాటు జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వాలు, ప్రజలు కలిసి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిపావత్ లాస్కర్ నాయక్, ఉపసర్పంచ్ ధోని మోహన్, మాజీ ఉపసర్పంచ్ సునీత రాజు నాయక్, నాయకపోడ్ కుల మండల బాధ్యులు ఎర్రోళ్ల రమేష్, దుంపల సాయిలు, కాంగ్రెస్ పార్టీ రూరల్ జనరల్ సెక్రటరీ మాలవత్ భూపాతి, దివాకర్, భూమేష్, బోజన్న, నిమ్మ నితిన్, దీక్షిత్, ఉపేందర్, గుగ్లోత్ భూపాతి, మోతీసింగ్, గంగాధర్, గంట సాయిలు తదితరులు పాల్గొన్నారు. నాయకపోడ్ యువకులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

# భీంగల్ పట్టణ మున్సిపల్ కార్మికులకు యూనిఫామ్ ల కొరత

### కార్మికులకు వెంటనే యూనిఫామ్ లను అందించాలని యూనియన్ అధ్యక్షుడు సున్నపు ఓంకార్ డిమాండ్

**భీంగల్ టౌన్, ఆగస్టు 9(జనంసాక్షి)**

భీంగల్ పట్టణ మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులకు ప్రతి సంవత్సరం అందించాల్సిన యూనిఫామ్‌లను గత రెండు సంవత్సరాలుగా ఇవ్వడం లేదని మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు సున్నపు ఓంకార్ ఆరోపించారు.ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు యూనిఫామ్‌లు అందించాలని ఆదేశించినప్పటికీ, సంబంధిత మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఇప్పటికి యూనిఫామ్‌లు అందించకపోవడం బాధాకరమన్నారు. ఎండ, వర్షాలను లెక్కచేయకుండా పట్టణ పారిశుద్ధ్యంతో పాటు వివిధ పనుల్లో నిత్యం సేవలందిస్తున్న కార్మికుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహించడం సరికాదని పేర్కొంటూ, కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న యూనిఫామ్‌లను తక్షణమే అందించాలని ఆయన మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు.అలాగే ఓంకార్ మాట్లాడుతూ సమస్యలను అధికారులు పట్టించుకోకపోతే మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో సమస్య పరిష్కారం కోసం తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. పారిశుద్ధ్య పనులు మరింత సవాలుగా మారుతున్న నేపథ్యంలో కార్మికులకు అవసరమైన రక్షణ సామగ్రితో పాటు యూనిఫామ్‌లు, ఇతర భద్రతా పరికరాలను సకాలంలో అందించాలని, మున్సిపాలిటీ




ఆధ్వర్యంలో కార్మికులకు రేయిన్ జాకెట్లు పంపిణీ చేసినప్పటికీ, యూనిఫామ్ బట్టల విషయంలో కూడా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

# అంగరంగ వైభవంగా ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు

### బోనం ఎత్తి అమ్మవారిని దర్శించుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 9( జనంసాక్షి)**

జిల్లా కేంద్రంలోని 38, 30, 40వ వార్డుల్లో ఆషాఢ మాస మైసమ్మ సహిత పోచమ్మ బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ స్వయంగా బోనం ఎత్తుకుని నగర వీధుల్లో నిర్వహించిన ఊరేగింపులో పాల్గొని, అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.పట్టణ ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షముున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆషాఢ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. అమ్మవారి దివ్య



ఆశీస్సులతో జిల్లా కేంద్రం సుభిక్షంగా ఉండాలని, పట్టణ ప్రజలందరూ ఆయురా రోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటా ఆనందం, శాంతి నెలకొనాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ బోనాల ఉత్సవాల్లో స్థానిక కౌన్సిలర్ మోటూరి శ్రీకాంత్, కో-ఆప్షన్ సభ్యురాలు గొనె సునీత శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ చాట్ల రాజేశ్వర్‌తో పాటు నాయకులు సుకుమార్, సంజీవ్, శ్రీకాంత్, శ్రీనివాస్, నర్సింలు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఆయా వార్డులకు చెందిన ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేశారు.

## నేల కూలిన చెట్టును తొలగించిన పోలీసులు

**పిట్లం ఆగస్టు 9(జనం సాక్షి)**

పిట్లం మండల పరిధిలోని రెండు రోజుల క్రితం కురిసిన వర్షం కారణంగా ఆదివారం ఉదయం బాన్సువాడ పిట్లం రహదారి పై చెట్టు కూలి పోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న స్థానిక ఎస్ఐ ఆంజనేయులు వెంటనే తన సిబ్బందితో చెట్టును తొలగించిన రహదారిపై ట్రాఫిక్ ను పూర్తిగా క్లియర్ చేశారు. రహదారులపై చెట్లు, విద్యుత్ స్తంభాలు లేదా ఇతర అడ్డంకులు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.



# ప్రజా సమస్యల్ని, అభివృద్ధిని పట్టించుకోని ఎమ్మెల్యే కేటీఆర్ రాజీనామా చేయాలి

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సూరదేవరాజు



**సిరిసిల్ల టౌన్ ఆగస్టు 9 (జనం సాక్షి)**
గత రెండు నెలలుగా ప్రజా సమస్యల్ని పట్టించుకోకుండా తప్పించుకు తిరుగుతున్న ఎమ్మెల్యే కేటీఆర్ తమ పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజు డిమాండ్ చేశారు. సిరిసిల్లలోని గాంధీ చౌక్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్లకార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సూర దేవరాజు మాట్లాడుతూ ప్రజా సమస్యలు, పట్టణ అభివృద్ధి సమస్యలపై ప్రజలతో కలిసి చర్చించిన దాఖలాలు లేవని, అలాంటప్పుడు మీకు ఎమ్మెల్యే పదవి ఎందుకని కేటీఆర్ ని ప్రశ్నించారు. పద్మశాలి బిడ్డలకు బతుకమ్మ చీరల బకాయిలు పెట్టిపోతే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక బకాయలు చెల్లించి కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుందని గుర్తు చేశారు. సిరిసిల్ల ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు నెలలో రెండు రోజులు సిరిసిల్లలో ఉంటానని ప్రజాసమస్యల్ని పరిష్కరిస్తానని హామీ ఇచ్చి తప్పుకున్నారని అన్నారు. మీరు గెలిపించుకున్న మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి లక్ష రూపాయలు డిమాండ్ చేసి నేత కార్మికుడైన వెంగళ వెంకటేశంను మానసికంగా కుంగిపోయే విధంగా ఆత్మహత్య చేసుకునేలా చేశారని విమర్శించారు. వెంకటేశం మృతి పై పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. సిరిసిల్ల ప్రజలు గెలిపించిన ఎమ్మెల్యే పదవి మీకు ఎందుకు వెంటనే రాజీనామా చేయాలని, ప్రజల పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకునూరి బాలరాజు, కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండి రియాజ్, కౌన్సిలర్లు కూరపాటి శ్రీశైలం, లింగంపల్లి గంగరాజు, బొద్దుల శ్రీనివాస్, మంగ కిరణ్, ధూబాల వెంకటేశం, స్వర్గం రాజు, కోడం అరుణ, బైరి ప్రభాకర్, వంతడుపుల రాజు, కంసాల మల్లేశం, దేవదాస్, శ్రీ గాదమైసయ్య, తదితరులు పాల్గొన్నారు.



## యువతే దేశ భవిష్యత్తు.. ప్రజా సమస్యలపై పోరాడాలి

### 66వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్ పిలుపు

**8వ కాలనీ,(జనంసాక్షి)ఆగస్ట్ 9:**
66వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను 8వ కాలనీలోని తెలంగాణ చౌరస్తాలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. 8వ కాలనీ యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భగవత్ హరిహరన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గుండేటి రాజేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజలకు, యువతకు అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శంకర్ నాయక్, దేవనపల్లి చక్రపాణి, నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఇరికి మహేష్, మెతుకు అవినాష్, అఖిల్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వెంకటేశ్వర పల్లి లో ప్రపంచ ఆదివాసుల దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ

సైదాపూర్ ఆగస్టు 9 (జనం సాక్షి)
ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని వెంకటేశ్వర్ పల్లి గ్రామంలో అంగ రంగ వైభవంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జరుపుకొని జెండా ఆవిష్కరించారు దీనికిగాను ముఖ్య అతిథులుగా సైదాపూర్ ఎస్సై స్వాతి గ మరియు తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుగ్రాల రవీందర్ ఎస్సీ కమ్యూనిటీ మార్వాడి సుదర్శన్ గ్రామ సర్పంచ్ రాయిశెట్టి చంద్రయ్య జిల్లా అధ్యక్షులు గుగ్రం కుమార్ స్వామి పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 9వ తేదీన జరుపుకుంటాం ఆదివాసులు హక్కులను కాపాడడం వారి సంస్కృతి భాషలను రక్షించడం పర్యావరణ పరిరక్షణ వారి సేవలను గుర్తించడం 1982 ఐక్యరాజ్యసమితి జీవాలో నిర్వహించిన తొలి సమావేశం ఆధారంగా డిసెంబర్ 1994లో ఈరోజు అధికారికంగా ప్రకటించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు గుగ్రం రాజేందర్ చెడమాకు తిరుపతి చదమాకి రాజేందర్ రాహుల్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎన్నికైన కిషన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గోపాల్ రెడ్డి కి ఘన సన్మానం



**కథలాపూర్ ఆగస్టు 9 (జనం సాక్షి )**
భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గోపాల్ రెడ్డి కి మండల శాఖ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్యాల మారుతి మాట్లాడుతూ ఈ పదవి మండలానికి దక్కడం అదృష్టమని అలాగే ఈ నియమకానికి సహకరించిన రాష్ట్ర శాఖ మరియు జిల్లా శాఖకు అలాగే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ కి,బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ చెన్నమనేని వికాస్ రావు కి,జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి కి మండల శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన గోపాల్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో ఒక సామాన్య కార్యకర్తకు దక్కిన గౌరవం అని అలాగే ఇంత పెద్ద బాధ్యతను అప్పగించినందుకు ఇకముందు రైతుల పక్షాన ఉండి ముందుకు వెళ్లానని వారు అన్నారు ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ నరెడ్ల రవి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కథలాపూర్ మహేష్,సర్పంచ్లు గుంటుక మనోహర్,మల్యాల రమేష్,ధర్మపురి స్వప్న-జలంధర్, మధు,శ్రీధర్, గంగాధర్, మహేష్,శివ, ప్రతాప్,ప్రసాద్,సత్యం,నవీన్(బద్రి),గంగారెడ్డి,రాజాం, బూమయ్య,లింగం, నరేందర్, శ్రీధర్,రాంసింగ్, రాజేష్,కిషోర్,అనీల్,శ్రీకర్, అనుదీప్, వినోద్,శ్రీకాంత్, నవీన్,వుల్ల ప్రశాంత్,వినోద్ పాల్గొన్నారు



## బూర్గుల్‌లో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

### కొమురం భీమ్ ఆశయాల సాధనకు ఐక్యంగా కృషి చేయాలి: మొట్ట పెంటయ్య

**నిజాంసాగర్, ఆగస్టు 9 (జనంసాక్షి):**
మహ్మద్ నగర్ మండలం బూర్గుల్ గ్రామంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ నాయకపోడ్ జిల్లా అధ్యక్షులు మొట్ట పెంటయ్య కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాలు, ఐక్యతను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసీల జల్?జంగల్?జమీన్ హక్కుల కోసం పోరాడిన వీరుడు కొమురం భీమ్ ఆశయాలను కొనసాగిస్తూ, ఆదివాసీ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం గ్రామ సర్పంచ్ గజ్జల జీవన్, వార్డు సభ్యులు నాగగౌడ్, గ్రామ పెద్దలు భాస్కర్ రెడ్డి, సాయి గౌడ్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో మహమ్మద్‌నగర్ మండల కోశాధికారి మొట్ట భూమయ్య, ఆదివాసీ నాయకపోడ్ పెద్దలు మొట్ట సాయిలు, సంతోష్, మన్నె సాయిలు, సాయిరాం, గ్రామ పెద్దలు బాలకిషన్, మహేందర్, దుర్గయ్య, రాములు, యువత, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కరీంనగర్ పట్టణలో వైభవంగా పోచమ్మ తల్లి బోనాల జాతర

## నెత్తిన బోనమెత్తిన మేయర్ - డిప్యూటీ మేయర్లు కొలగాని శ్రీనివాస్ - యాదగిరి సునీల్ రావు



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 9 (జనంసాక్షి) :**
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, స్థానిక ప్రజల జీవన విధానానికి సజీవ సాక్ష్యంగా నిలిచే ఆషాడమాస బోనాల పండుగ కరీంనగర్‌లో అత్యంత కోలాహలంగా జరిగింది. ఆషాడమాసాన్ని పురస్కరించుకుని నగరంలోని భగత్ నగర్ మున్నూరు కాపు సంక్షేమ సంఘం, రాంచంద్రపూర్ కాలనీ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ తల్లి బోనాల జాతర మహోత్సవాలు కన్నుల పండువగా నిర్వహించారు. ఈ బోనాల వేడుకలకు మేయర్ కొలగాని శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ జాతర వేడుకల్లో కొలగాని శ్రీనివాస్, యాదగిరి సునీల్ రావు స్వయంగా నెత్తిన బోనమెత్తుకున్నారు. అనంతరం భారీ ఎత్తున మహిళలు పసుపు, కుంకుమలు, వేప మండలతో అందంగా అలంకరించిన బోనాలను తలపై పెట్టుకుని భక్తిశ్రద్ధలతో తరలిరాగ వారితో కలిసి ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని, అమ్మవారికి భక్తిశ్రద్ధలతో నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి కొలగాని శ్రీనివాస్, యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... తెలంగాణ నేలకే తలమానికంగా నిలిచే ఈ బోనాల పండుగ మనందరి ఐకమత్యానికి, ఆధ్యాత్మిక చింతనకు నిదర్శనమని కొనియాడారు. "తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ బోనాల పండుగను కులమతాలకు అతీతంగా ప్రజలంతా ఐకమత్యంతో, సుఖసంతోషాలతో జరుపుకోవాలన్నారు. గ్రామ దేవతలైన పోచమ్మ తల్లి చల్లని చూపు కరీంనగర్ ప్రజలతో పాటు యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని మనసారా కోరుకుంటున్నామని అన్నారు. ఈ ఆషాడ మాసంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడిపంటలతో రైతులు సంతోషంగా ఉండాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సొగాని కొమురయ్య, నలువాల రవీందర్, చొప్పరి జయశ్రీ -వేణు, పొన్నం లక్ష్మీ-మొండయ్య గౌడ్, భగత్ నగర్, రాంచంద్రపూర్ కాలనీ మున్నూరు కాపు సంఘం సభ్యులు, కుల పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపాదరావు సేవలు మరువలేనివి

- గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో చిత్రపటాలు ఏర్పాటు చేయాలి
- మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్
- రామగిరి మండల గ్రామశాఖ అధ్యక్షులకు శ్రీపాదరావు చిత్రపటాల పంపిణీ



రామగిరి,(జనంసాక్షి): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్, దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు ప్రజలకు అందించిన సేవలు మరువలేనివని మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ అన్నారు. ఆయన సేవలను భవిష్యత్ తరాలకు తెలియజేసేలా ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శ్రీపాదరావు చిత్రపటాన్ని సగౌరవంగా ఏర్పాటు చేయాలని సూచించారు. రామగిరి మండలం రత్నాపూర్‌లోని మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొద్ద బాపన్న ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొట్ల తిరుపతి యాదవ్ స్వయంగా శ్రీపాదరావు చిత్రపటాలను గ్రామశాఖ అధ్యక్షులకు అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి యాదవ్ మాట్లాడుతూ.. దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రజలకు విశిష్ట సేవలందించారని తెలిపారు. ఆయన వారసత్వాన్ని, ప్రజా సేవా స్ఫూర్తిని ప్రతి గ్రామంలో స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామశాఖ అధ్యక్షులు తమకు అందిన చిత్రపటాలను సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయాలకు తీసుకెళ్లి సర్పంచ్‌లకు అందజేయాలని తిరుపతి యాదవ్ సూచించారు. ప్రతి పంచాయతీ కార్యాలయంలో శ్రీపాదరావు చిత్రపటాన్ని సగౌరవంగా ఏర్పాటు చేసి, ఆయన ప్రజా జీవితంలో చేసిన సేవలను ప్రజలు నిరంతరం స్మరించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రామగిరి మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని సమన్వయం తో నిర్వహించే బాధ్యతను గ్రామశాఖ అధ్యక్షులు తీసుకోవాలని తిరుపతి యాదవ్ పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ శ్రీపాదరావు ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. దివంగత శ్రీపాదరావు ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు తండ్రి అని నాయకులు పేర్కొన్నారు.

## మంథనిలో ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు



మంథని ఆగస్టు 9, ( జనంసాక్షి) : యువజన కాంగ్రెస్ 66వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంథని మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ మండల్ అధ్యక్షులు సాధుల శ్రీకాంత్,పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మున్సిపల్ కౌన్సిలర్ పెంటరీ రాజు మంథని ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఎదురుగా కాంగ్రెస్ జెండా వద్ద యూత్ కాంగ్రెస్ ఫ్లాగ్ ఎగరవేశారు. మంథని అంబేద్కర్ ప్రధాన చౌరస్తాలో కేకు కటింగ్ చేసారు అనంతరం సాధుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంథని ప్రభుత్వ అస్పటల్ లో రోగులకు పండ్లు మరియు బ్రెడు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ వోద్నాల శ్రీనివాస్,వ్యవసాయ కమిటీ చైర్మన్ కుదుదుల వెంకన్న,సింగల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్,యువజన కాంగ్రెస్ మండల్ అధ్యక్షులు సాధుల శ్రీకాంత్,ఎస్సి సెల్ మండల్ అధ్యక్షులు మంథనిరాకేష్,మాజీ ఎంపిపి కొండా శంకర్, మాజీ వ్యవసాయ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్, ప్రజా ప్రతినిధులు,మున్సిపల్ కౌన్సిలర్లు,గ్రామ సర్పంచ్ లు, గ్రామ ఉప సర్పంచ్ లు, మాజీ ప్రజాప్రతినిధులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,వార్డుసభ్యులు, అన్ని విభాగల నాయకులు పాల్గొన్నారు.



## మండలం కాంగ్రెస్ నాయకుల ముఖ్య సమావేశం

మల్లాపూర్ ఆగస్టు 09( జనంసాక్షి) మల్లాపూర్ మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మండల అభివృద్ధి, ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు, అలాగే భవిష్యత్తులో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్రంగా చర్చిస్తూ మండల రివ్యూ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, నూతన సర్పంచులు, నూతన ఉప సర్పంచులు, నూతన వార్డు సభ్యులు, పార్టీ అధ్యక్షులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొని మండల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత సమర్థవంతంగా అందేలా కృషి చేయాలని నిర్ణయించారు.

## నిత్య యోగ సాధన సమితి ఆధ్వర్యంలో పుస్తకాల ఆవిష్కరణ

సిరిసిల్ల ఆగస్టు 09( జనంసాక్షి) సిరిసిల్ల శివనగర్ శివాలయంలో సిరిసిల్లాకు చెందిన జక్కనివెంకట్రాజం రాసినటువంటి చెన్నపార్శ్య శతకం, చిత్స్వరూప్య శతకాలను ఆచార్య మసన చెన్నప్ప చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జక్కని వెంకటరాజం రాసినటువంటి శతకాల పైన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలువురు కవులు రచయితలు నిత్య యోగ సాధన సమితి భక్తులు పాల్గొన్నారు.





## రాజ్యాంగం కల్పించిన గిరిజన హక్కులను కాపాడాలి

కరీంనగర్ టౌన్, ఆగస్టు 9, ( జనం సాక్షి) రాజ్యాంగం కల్పించిన గిరిజన హక్కులను ప్రభుత్వాలు పరిరక్షించాల్సిన బాధ్యత ఉందని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బీమా సాహెబ్ అన్నారు. ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లో గిరిజన పోరాట యోధుడు కొమురం భీమ్‌కు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా బీమా సాహెబ్ మాట్లాడుతూ.. ఆదివాసీ, గిరిజన హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. గిరిజనులను అటవీ ప్రాంతాల నుంచి వెళ్లగొట్టే ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు. తెలంగాణ విభజన చట్టంలో పేర్కొన్న విధంగా బయ్యారం ఉక్కు పరిశ్రమను పూర్తి చేస్తే రాష్ట్రంలోని సుమారు 5 వేల మంది గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు.గిరిజనులకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గిరిజన హక్కుల పరిరక్షణలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్‌లో గిరిజన యువత ఉద్యమాలకు సిద్ధమవుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నగర అధ్యక్షుడు ప్రకాశ్ నాయక్, కిరణ్, శ్రీనాథ్, సురేష్, శ్రీకాంత్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ మండల పార్టీ అధ్యక్షుడిగా దయ్యాల శ్రీనివాస్



రుద్రంగి ఆగస్టు 9 (జనం సాక్షి) తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు ఎస్సీ సెల్ మండల పార్టీ అధ్యక్షుడిగా దయ్యాల శ్రీనివాస్ నియమితుల య్యారు.ఈ మేరకు నియామక పత్రాన్ని పార్టీ రాష్ట్ర నాయకత్వం జారీ చేసింది. ఈ సందర్భంగా దయ్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. తనను ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా నియమించిన ప్రభుత్వ విప్ మరియు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ కు, నియోజకవర్గ మరియు మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.నాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తానని, ప్రభుత్వానికి – పార్టీకి మధ్య వారధిగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.ఎస్సీ వర్గాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని,పార్టీ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడతానని తెలిపారు.తన నియామకానికి సహకరించిన రుద్రంగి మండల బాధ్యులకు ప్రతి ఒక్కరికి, పార్టీ శ్రేణులకు,కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

## వేంపల్లి బిజెపి గ్రామ శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక



మల్లాపూర్ ఆగస్టు 09 (జనంసాక్షి) మల్లాపూర్ మండలం వేంపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ గ్రామ శాఖ కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ శాఖ నూతన అధ్యక్షుడిగా నలిమెల ప్రసాద్ ని, ఉపాధ్యక్షుడిగా గుగ్గావత్ మహేష్ ను కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వేంపల్లి గ్రామ సర్పంచ్ గుగ్గావత్ రాజేందర్, మిట్టపల్లి దివాకర్ రెడ్డి, వేముల నరేష్, గోపినేని రాజేందర్, రాజ్ యాదవ్ వేల్పుల, రాగెల్లి రాజేశం, వెల్మల రాజశేఖర్, జై గణేష్, భుక్య మహేష్, వేంపల్లి గ్రామ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొని నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘన్ముకుల లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

వీణవంక ఆగస్టు9(జనం సాక్షి) వీణవంక మండలంలోని ఘన్మకుల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి గ్రామ కాంగ్రెస్ కమిటీని బత్తుల వెంకటస్వామి అధ్యక్షతన నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మెజార్టీ కార్యకర్తల అభిప్రాయం మేరకు ఏకగ్రీవ ఎన్నిక జరిగింది.గ్రామ కమిటీ అధ్యక్షులుగా మిర్యాల సమ్మిరెడ్డి,ఉపాధ్యక్షుడిగా ఆరుట్ల ప్రకాష్,ప్రధాన కార్యదర్శిగా మేకల రవీందర్ రెడ్డి లకు ఏకగ్రీవ ఎన్నిక కావడం జరిగింది.మిగతా కార్యవర్గాన్ని త్వరలోనే భర్తీ చేస్తామని మండల నాయకులు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి,మండల సీనియర్ నాయకులు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, కొమ్మిడి రాకేష్ రెడ్డి,పంజాల సతీష్, మాజీ సర్పంచ్ పానుగంటి మధుకర్,జున్నుతుల మధుకర్ రెడ్డి, డైరెక్టర్ ఎండీ రషీద్,శ్రీపతి రెడ్డి,కట్కూరి ఉపేందర్ రెడ్డి,గాజుల శ్రీనివాస్,సంపత్ రెడ్డి,మల్లారెడ్డి,ఎండీ నసీరొద్దీన్,వార్డు సభ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాలుగొన్నారు.





## దూకుతున్న ఎగువ మానేరు

**ముస్తాబాద్ ఆగస్టు 9 (జనంసాక్షి)**

ముస్తాబాద్ మండల కేంద్రంలోని రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ పుష్యం కార్తీ లో వరి నాట్లు వేయటం వేయడానికి సిద్ధమవుతున్న రైతులు ఎగువ మానేరు ప్రాజెక్ట్ ను చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎగువ మానేరు జలాశయం 100 శాతం నీటి నిల్వతో నిండుకుండలా మారింది.ప్రమాదకర ప్రాంతాల వైపు ఎవరూ వెళ్లవద్దని పోలీసులు హెచ్చరించారు. నిండుకుండలా ఎగువ మానేరు ప్రాజెక్ట్ మత్తడి దుంకుతుంది. ఎగువ మానేరు జలాశయం నిండుకుండలా మారింది. నర్మాల వద్ద ఉన్న ఎగువ మానేరు జలాశయంలోకి భారీగా వరద నీరు చేరడంతో మత్తడి దుంకేందుకు సిద్ధంగా ఉంది. 2 టీఎంసీల పూర్తి సామర్థ్యం ఉన్న జలాశయంలో ప్రస్తుతం 1.89 టీఎంసీల నీరు నిల్వ ఉంది. దీంతో జలాశయం దాదాపు 95 శాతం నిండింది. ప్రస్తుతం నీటిమట్టం 1482.12 అడుగులకు చేరుకుంది. మత్తడి దుంకే సమయంలో నీటి ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉండటంతో మానేరు పరివాహక ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. నీటి ప్రవాహం వైపు ఎవరూ వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి .

# సర్' తో తగ్గిన 23,911 ఓట్లు..?

**- ఓటర్ జాబితాలో 5,478 మంది మృతులు- 4,498 మంది డబుల్ ఎంట్రీలుగా గుర్తింపు - అడ్రస్ లేని 427 మంది, ఎన్యుమరేషన్ ఫారం ఇవ్వని 218 మంది- 13,290 మంది పర్మనెంట్ షిఫ్టింగ్ ఓటర్లు- 10 మండలాల్లో 2,38,765 మందికిగాను 2,14,851 ఓటర్ల డిజిటలైజేషన్ - మంథని నియోజకవర్గంలో ఓటర్ జాబితా వివరాలు**

**మంథని, ఆగస్టు 09(జనంసాక్షి) :**

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సర్ ప్రోగ్రాం సర్వేలో మంథని నియోజకవర్గంలో సుమారు 23,911 ఓట్లు తగ్గాయి..!. మంథని నియోజకవర్గంలోని 10 మండలాల్లో 292 పోలింగ్ స్టేషన్లు ఉండగా వాటిలో ఇప్పటి వరకు 2,38,765 మంది ఓటర్లు నమోదై ఉన్నారు. తాజాగా నిర్వహించిన సర్ ప్రోగ్రాం ప్రక్రియలో ఓటర్ వడపోతలో అర్హులైన ఓట్ల సంఖ్య 2,14,851 మందిగా అధికారులు గుర్తించారు. గతంలో ఉన్న ఓటరు జాబితా నుంచి చనిపోయిన 5478 మందిని, డబుల్ ఓటర్లుగా నమోదైన 4498 మంది, అడ్రస్‌లేని 427మంది, ఎన్యుమరేషన్ ఫారమ్స్ ఇవ్వని 218 మంది, పర్మనెంట్ షిఫ్టింగ్‌లో 13290 మందిని తొలగించడంతో తాజాగా ఓటర్ల సంఖ్య 23,911 తగ్గినట్లు సమాచారం చేశారు. మండల నియోజకవర్గంలో సర్ ప్రోగ్రాం ప్రక్రియలో డిజిటలైజేషన్ 89.99 శాతం జరిగింది. గడువుకు ముందే అధికార యంత్రాంగం సర్ ప్రోగ్రాంను పూర్తి చేశారు. 13,290 ఓట్లు.. ఎటు బదిలీ అయినట్టు..? సర్ ప్రోగ్రాంలో మంథని నియోజకవర్గంలో భారీ ఓట్లు తగ్గ ఆయాయి. 10 మండలాల్లో 13,290 మంది పర్మనెంట్‌గా అధికారంగా నమోదు చేశారు. ఇవి నియోజకవర్గంలోని చాలా మండలాల్లో ఒక మండలం నుంచి మరో మండలానికి వెళ్లి ఆయనే నష్టం లేదు. కానీ ఓటరు తమ ఓటును నియోజకవర్గ పరిధి దాటి మరో ప్రాంతానికి బదిలీ చేసుకుంటే భారీగా ఓటు తొలగించే ప్రమాదం ఉంది. ఇప్పటికే సుమారు 10 వేలకు పైగా ఓట్లు తొలగింపులో చనిపోయిన వారు, డబుల్ ఓటింగ్ ఉన్న వారు, అడ్రస్‌లేని ఓటరు ఉన్నారు. షిఫ్టింగ్ 13,290 ఓట్లు చూపించారు.

మండలాల వారీగా ఓటర్ల జాబితా సవరణ ఇలా..

| మండలం | పోలింగ్ స్టేషన్లు | ఓటర్లు |
|---|---|---|
| రామగిరి | 47 | 32,782 |
| ఓదెల | 20 | 20,176 |
| పాలకుర్తి | 10 | 8,168 |
| మంథని | 57 | 49,278 |
| కాటారం | 36 | 31,009 |
| మహదేవపూర్ | 34 | 25,381 |
| పరుపెల్లి | 11 | 5,485 |
| మహాముత్తారం | 27 | 20,914 |
| మల్హర్ | 24 | 22,524 |
| ముత్తారం | 26 | 23,048 |

# ప్లాస్టిక్ నివారణకు ప్రజలందరూ సహకరించాలి సర్పంచ్ మామిడి రాజు

## నాలుగు రకాల డస్ట్ బిన్ల పంపిణీ



**ఇల్లంతకుంట జూలై 09(జనంసాక్షి )**

సుప్రీంకోర్టు తీర్పు 2026 నిబంధనల ప్రకారం ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఆగస్టు 15వ తేదీ నుంచి ఇల్లంతకుంట గ్రామంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించేందుకు చర్యలు చేపడుతున్నట్లు సర్పంచ్ తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల కలిగే అనర్థాలను అరికట్టి, పరిశుభ్రమైన వాతావరణాన్ని గ్రామ ప్రజలకు అందించడమే లక్ష్యంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ బాధ్యతగా వ్యవహరించి ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, గ్రామ పరిశుభ్రతకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇంటి పరిసరాలు, డ్రైనేజీలలో చెత్తచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను వేస్తే రూ.2,500 జరిమానా, వర్తక, వ్యాపార సముదాయాల ముందు చెత్త వేస్తే రూ.5,000 జరిమానా విధించనున్నట్లు తెలిపారు.అదేవిధంగా ఫంక్షన్ హాళ్లు, హోటళ్లలో ప్లాస్టిక్ వస్తువులను వినియోగిస్తే రూ.25,000 జరిమానా విధించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు సైతం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నివారించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు. గ్రామ ప్రజలందరూ కూడా కూరగాయలు ఒమాంసం కొనుగోలు కోసం వెళ్లినపుడు టిఫిన్ డబ్బాలు వాడలని సూచించారు.120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, ప్లాస్టిక్ స్పూన్లు, ఫోర్కులు, స్ట్రాలు, కప్పులు, ప్లేట్లు, థర్మోకోల్ అలంకరణ వస్తువులు, ప్లాస్టిక్ జెండాలు తదితర ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని నివారించాలని సూచించారు.

**నాలుగు రకాల డస్ట్‌బిన్ల పంపిణీ**

గ్రామంలో చెత్తను తడి చెత్త, పొడి చెత్త, శానిటరీ చెత్త, ప్రత్యేక చెత్తగా వేరు చేసేందుకు ప్రతి కుటుంబానికి నాలుగు రకాల డస్ట్‌బిన్లు అందించనున్నట్లు సర్పంచ్ తెలిపారు. ప్రతి కుటుంబం చెత్తను వేర్వేరుగా సేకరించి, గ్రామపంచాయతీ చెత్త బండి వచ్చినప్పుడు ఆయా డస్ట్‌బిన్లలోని చెత్తను అందించాలని సూచించారు.చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, ప్రతి కుటుంబం విధిగా తమ ఇంటి ముందుకు వచ్చే గ్రామపంచాయతీ ట్రాక్టర్‌లో మాత్రమే వేయాలని కోరారు.ప్రజల సహకారంతో ఇల్లంతకుంటను పరిశుభ్రమైన, ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రజలను సర్పంచ్ మామిడి రాజు కోరారు.

# గురుకుల పేరెంట్స్ కమిటీ చైర్మన్‌గా వేల్పుల కుమారస్వామి



**మంథని ఆగస్టు 09, (జనంసాక్షి) :**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (బాలురు) మంథని పేరెంట్స్ కమిటీ నూతన చైర్మన్‌గా వేల్పుల కుమారస్వామి ఎన్నికయ్యారు. పెద్దపల్లి జిల్లా డిసిఓ, ప్రిన్సిపాల్ శ్రీనాథ్, వైస్ ప్రిన్సిపాల్ నవీన్ అధ్యక్షతన పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. చైర్మన్ పదవికి వేల్పుల కుమారస్వామి, శేఖర్ పోటీ పడ్డారు. సీక్రెట్ బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మొత్తం 62 మంది తల్లిదండ్రులు పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓట్ల లెక్కింపు అనంతరం ఫలితాలను ప్రిన్సిపాల్ శ్రీనాథ్ ప్రకటించారు. కుమారస్వామికి 35 ఓట్లు రాగా, పి.శేఖర్‌కు 25 ఓట్లు వచ్చాయి. 2 ఓట్లు చెల్లలేదు. అనంతరం ఇతర కమిటీ పదవులకు ఏకగ్రీవ ఎన్నుకున్నారు. వైస్ చైర్మన్ వేల్పుల మొగిలి, ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీనివాస్, కోశాధికారి జంజర్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి నల్లి సతీష్, కమిటీ సభ్యులుగా కన్నూరి సదయ్య, వెంకటస్వామి, స్వామి, దండు భూమేష్, గద్దల మహేష్, కాసిపేట సారయ్య, బి.శ్రీనివాస్, ఎన్.సమ్మయ్య, ఎం.శ్రీనివాస్, ఎస్.సారయ్యలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ తనపై నమ్మకముంచి ఓటు వేసిన ప్రతి తల్లిదండ్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గతంలోనూ హాస్టల్ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కోసం అనేక ఉద్యమాలు చేసి విజయం సాధించామని గుర్తు చేశారు. భవిష్యత్తులో విద్యార్థులకు నాణ్యమైన చదువు, ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రతతో పాటు హాస్టల్ అభివృద్ధి కోసం ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల సహకారంతో అందరు తల్లిదండ్రులను కలుపుకొని పనిచేస్తానని అన్నారు.




## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**చొప్పదండి, ఆగస్టు 9( జనం సాక్షి ):**

చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి సహకారంతో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం కు ప్రజల నుండి విశేష స్పందన వచ్చింది .వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత– శ్రీనివాస్ ప్రారంభించారు . ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (ఆర్‌ఎస్)లో భాగంగా మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం పట్టణ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఇలాంటి వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడంతో పాటు, వ్యాధులను తొలిదశలోనే గుర్తించి సకాలంలో చికిత్స పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ శిబిరంలో కార్డియాలజిస్ట్ డాక్టర్ అనీష్ పబ్బా, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ లోకేష్ బీరకాయల, జనరల్ సర్జన్ డాక్టర్ తాహా, డాక్టర్ మౌనిక, మమత, అనిల్ తదితర వైద్యులు పాల్గొని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 2డీ ఎకో, ఈసీజీ, బీపీ, షుగర్ తదితర పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పెరమాండ్ల మానస–గంగయ్య గౌడ్ , కౌన్సిలర్లు కొట్టె సునీత –అశోక్ , చిల్ల అర్చన–శ్రవణ్ , కనుమల్ల రాజశేఖర్ , వడ్లూరి అనూష –శ్యామ్ , కొత్త సుమలత –గంగారెడ్డి , గుర్రం రాజేందర్ రెడ్డి , గుర్రం సుజిత్ రెడ్డి , ముద్దం రాజేశ్వరి– తిరుపతి గౌడ్ , జిట్ట మంగ –కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం

**కమాన్ పూర్, ఆగస్ట్ 09, (జనంసాక్షి) :**

తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుని హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో కన్నూరి కరుణాకర్, తాటి సతీష్ గౌడ్, సిద్ధం రామ్ నారాయణపటేల్, బిల్ల కృష్ణ నేత మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబుకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి ఆత్మీయంగా సన్మానించారు. మంత్రి ని కలవడం తమకు ఎంతో సంతోషంగా ఉందని వారు సందర్భంగా తెలిపారు.





## కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ కార్యకర్తలే పట్టుకొమ్మలు

– ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

– యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్

పెద్దపల్లి,ఆగస్టు 09(జనంసాక్షి) : కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ కార్యకర్తలే పట్టుకొమ్మలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముందుగా మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి,యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు.అనంతరం జిల్లా అధ్యక్షుడు అవినాష్ మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. యువతను రాజకీయంగా చైతన్యవంతులను చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి యూత్ కాంగ్రెస్ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.కాంగ్రెస్ సిద్ధాంతాలు,ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.స్థానిక ప్రజాసమస్యల పరిష్కారంతో పాటు యూత్ కాంగ్రెస్ కార్యక్రమాల నిర్వహణలో ఎమ్మెల్యే విజయరమణారావు సరైన మార్గదర్శకత్వం వహిస్తూ,ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తున్నారని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రావణ్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరంగి రాజు,గుమ్మడి ప్రసాద్,అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ తిరుమలేష్,జనరల్ సెక్రెటరీ ఆయుబ్ మహమ్మద్,రాకేష్, ఓదెల,జూలపల్లి మండలాల అధ్యక్షులు రాహుల్,దేవేందర్ తో పాటు పలువురు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా ముత్యాల పోచమ్మ బోనాలు



పెద్దపల్లి,ఆగస్టు 09(జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం పోచమ్మ వాడ ప్రజలు ముత్యాల పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు.ప్రతి సంవత్సరం ఆషాఢ మాసం చివరి ఆదివారం స్థానిక ముత్యాల పోచమ్మ వాడ లో బోనాలు ఎత్తుకొని డప్పు మేళాలతో మజీద్ మెయిన్ రోడ్ జండా మీదుగా ఆటపాట నృత్యాలతో ముత్యాల పోచమ్మ తల్లి గుడి వరకు వచ్చి ప్రత్యేక పూజలు చేసి,పెద్దపల్లి పట్టణ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని,సమృద్ధిగా వర్షాలు పడి పాడి పంటలు బాగా పండాలని అమ్మ వారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది.ఈ కార్య క్రమం లో ముత్యాల పోచమ్మ వాడ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఫోటో 09 పెద్దపల్లి 04

## ఈనెల 24న జరుగు రాష్ట్ర వ్యాప్త ఆటో బందును విజయవంతం చేయండి

– పాలకుర్తి మండల ఆటో జేఏసీ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్



పెద్దపల్లి/పాలకుర్తి,ఆగస్టు 09(జనంసాక్షి) : కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చినటువంటి హామీలైన ఆటో సంక్షేమ బోర్డు,12 వేల రూ.లు తదితర హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని పార్టీల ఆటో యూనియన్ లు అన్ని కూడా హైదరాబాదులో ఏకమై ఈ 24న బంధు పిలుపునిచ్చారని,మనం హక్కులు సాధించాలంటే ఈ నెల 24 బంధు పిలుపు విజయవంతం కావాలని దానికోసమే రాష్ట్రంలో ఉన్న 7,50,000 మంది ఆటో డ్రైవర్లు ఏకమై ఐక్యంగా గళం వినిపించాలని సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. రామగుండం ఆటో జేఏసీ నియోజకవర్గ ఇన్చార్జి మడిపెద్ది రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్కె జబ్బర్,బాణాల భాస్కర్,దుశ్య బానేష్, బెక్కం శంకర్,బెక్కం రాజేష్, బెక్కం రవి,బి కమలాకర్, బి కుమార్,ఎన్ చంద్రయ్య,కొండపలకల దేవయ్య,డి సంతోష్,ఎన్ ప్రభాకర్,డి కుమార్,బి నాని,తదితరులు ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రభుత్వ పెన్షన్ దరఖాస్తులను స్వీకరించిన సర్పంచ్. రాజశేఖర్

పెద్దపల్లి,ఆగస్టు 09(జనంసాక్షి) : పెద్దపల్లి మండలం కాసుల పల్లి గ్రామంలో ఆదివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల నుండి వికలాంగుల,వృద్ధాప్య, ఒంటరి మహిళ, విడోస్, ప్రభుత్వ పెన్షన్ దరఖాస్తులను స్వీకరించిన గ్రామ సర్పంచ్ గద్దల రాజశేఖర్.

## కారు బైక్ డి యువతికి తీవ్ర గాయాలు

సుల్తానాబాద్,ఆగస్టు 09(జనంసాక్షి) : మండల కేంద్రంలోని పాత సినిమా హాల్ సమీపాన కారు బైకును ఢీకొనడంతో యువతికి తీవ్ర రక్త గాయాలయ్యాయి. పెద్దపల్లి నుండి కరీంనగర్ వైపు ద్విచక్ర వాహనంపై వెళుతున్న దంపతుల ను పెద్దపల్లి వైపు నుండి కరీంనగర్ వైపు వెళుతున్న కారు ఢీకొనడంతో యువతి ద్విచక్ర వాహనం పై నుండి కింద పడిపోవడంతో తలకు బలమైన రక్త గాయాలు కాగా,ఢీకొన్న కారులో హుటాహుటిన కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా జైల్ బరో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



సుల్తానాబాద్,ఆగస్టు 09(జనంసాక్షి) : కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా, జైల్ బరో కార్యక్రమాన్ని పారిశ్రామిక ప్రాంతంలో జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.మన ప్రధాన డిమాండ్లు నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, విబి రాంజీ పేరును రద్దు చేయాలని 2023 విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని రైతు వ్యతిరేక విదేశీ వాణిజ్య ఒప్పందం రద్దు చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్నటువంటి జైల్ బరో కార్యక్రమాన్ని కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు సుల్తానాబాద్ మండల కన్వీనర్ తాండ్ర అంజయ్య, సుల్తానాబాద్ మండల కో కన్వీనర్ మాతంగి రాజమల్లు, రైస్ మిల్ ఆపరేటర్ల సంఘం కార్యదర్శి నౌవుండ్ల బ్రహ్మాచారి, ప్రసాద్,కిరణ్, హరికిషన్,శంకర్, తిరుపతి,స్వామి,మహేందర్,అశోక్,రమేష్,సురేష్,వెంకటేష్,శీను,లారి డ్రైవర్లు తిరుపతి,మంజూరు,కిరణ్,దాస్,తదితరులు పాల్గొన్నారు.

## 'ఖని'లో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..



గోదావరిఖని, జనంసాక్షి : గోదావరిఖనిలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం యువజన కాంగ్రెస్ 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఆదేశాల మేరకు రామగుండం కార్పొరేషన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కౌటం సతీష్ ఆధ్వర్యంలో రీగల్ సెంటర్ చౌక్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేయర్ మహంకాళి స్వామి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాదరబోయిన రవికుమార్ ముఖ్యఅతిథులుగా హాజరై కౌటం సతీష్‌తో కలిసి యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఘనంగా సంబరాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రులు ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ సేవలను స్మరించుకుంటూ, రాహుల్‌గాంధీ యువత,ప్రజాస్వామ్యం,సామాజిక న్యాయం కోసం చేస్తున్న కృషిని కొనియాడారు.యువత రాజకీయాల్లోకి వచ్చి దేశ అభివృద్ధికి, సమాజ సంక్షేమానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉన్నందున కాంగ్రెస్ పార్టీ యువతకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీకి వెన్నుముక అని వారు గుర్తుచేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, మైనారిటీ సెల్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, డివిజన్ ప్రెసిడెంట్లు, కార్యకర్తలు,ఇతర కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## జైల్ భరో విజయవంతానికి గోదావరిఖనిలో 2కే రన్..

- క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి..

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి..

గోదావరిఖని, జనంసాక్షి : స్థానిక సిఐటియు ఆఫీసు శ్రామిక భవన్ నుండి కూరగాయల మార్కెట్ వరకు ఆగస్టు 10న నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిస్తూ..గోదావరిఖని పారిశ్రామిక కార్మికులు,యువత, ప్రజల ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి 2కే రన్ జండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న జైల్ భరో కార్యక్రమంలో పెద్దసంఖ్యలో కార్మికులు రైతులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్మికుల హక్కులను హరిస్తున్న నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ రంగ సంస్థలైన సింగరేణి, ఎన్టీపీసీ తదితర సంస్థల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ తెలంగాణలోని బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేస్తూ,12వ వేతన ఒప్పందం అమలు చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26,000గా నిర్ణయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆగస్టు 10న జరిగే జైల్ భరో కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు మెండె శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు పెద్దపెల్లి జిల్లా కోశాధికారి ఎం.రామాచారి,గీట్ల లక్ష్మారెడ్డి, ఆరేపల్లి రాజమౌళి, వంగల శివరాంరెడ్డి,నంది నారాయణ, దుర్గాప్రసాద్,జనార్దన్‌రెడ్డి,అఖిల్, కుంభం కిషన్, కే.సురేష్‌బాబు,తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి స్కూల్స్ ఎన్టీపీసీ క్యాంపస్‌లలో బోనాల మహోత్సవం..

గోదావరిఖని, జనంసాక్షి : ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని కృష్ణవేణి స్కూల్స్ గోదావరిఖని,ఎన్టీపీసీ క్యాంపస్‌లో బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్కూల్ కరస్పాండెంట్ మంజుల-శ్రీనివాస్‌రెడ్డి హాజరై శోభాయాత్ర నిర్వహించారు.అమ్మవారికి బోనాలు సమర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంజుల-శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఆషాఢ మాసంలో నిర్వహించే బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని తెలిపారు. అమ్మవారిపై భక్తి, సంస్కృతి, ఆచార వ్యవహారాలను భావితరాలకు పరిచయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.విద్యార్థులు పండుగల గొప్పతనాన్ని తెలుసుకొని వాటిని ఆచరించాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో బోనాలు సమర్పించి, సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకున్నారు.పాఠశాల ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ ప్రిన్సిపాల్, ప్రిన్సిపాల్స్, పోషకులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులను స్కూల్ కరస్పాండెంట్ మంజుల-శ్రీనివాస్‌రెడ్డి అభినందించి,విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.



# ఆదివాసీల హక్కులను హరిస్తున్న ప్రభుత్వ విధానాలను అడ్డుకోవాలి

**- 1/70, అటవీ హక్కుల చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి**

**- పౌర హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు.బొంకురి లక్ష్మణ్**



**పెద్దపల్లి జిల్లా,ఆగస్టు 09(జనంసాక్షి) :** ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకొని ఉమ్మడి కరీంనగర్ జిల్లా పౌరహక్కుల కమిటీ (సి ఎల్ సి) ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు బొంకూరి లక్ష్మణ్ అధ్యక్షతన పెద్దపల్లి జిల్లా కేంద్రం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామిలి మాట్లాడుతూ ఆదివాసీల హక్కులు, భూమి, అడవి, జీవనాధారాల పరిరక్షణపై ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. రాజ్యాంగం ఆదివాసీలకు కల్పించిన ప్రత్యేక రక్షణలు ఉన్నప్పటికీ, నేటికీ వారి భూములు, అడవులు,సహజ వనరులపై దోపిడీ కొనసాగుతుండటం ఆందోళనకరమని అన్నారు.మైనింగ్, పరిశ్రమలు, ప్రాజెక్టులు, రహదారులు తదితర అభివృద్ధి కార్యక్రమాల పేరుతో ఆదివాసీలను వారి నివాస ప్రాంతాల నుంచి తరలించే చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఆదివాసీల భూములకు రక్షణ కల్పించేందుకు ఉద్దేశించిన 1/70 చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, అక్రమంగా బదలాయించిన గిరిజన భూములను తిరిగి ఆదివాసీలకే అప్పగించాలని కోరింది. అలాగే అటవీ హక్కుల చట్టం-2006 ప్రకారం సాగు భూములు, నివాస హక్కులు, సామూహిక అటవీ హక్కులకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని డిమాండ్ చేసింది.ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొంకూరి లక్ష్మణ్‌లి మాట్లాడుతూ అటవీ ప్రాంతాల్లో తరతరాలుగా జీవిస్తున్న ఆదివాసీలను ఆక్రమణదారులుగా చిత్రీకరించడం సరికాదని, అడవిని కాపాడుతూ జీవిస్తున్న వారికే అటవీపై చట్టబద్ధమైన హక్కులు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు.(ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర అధ్యక్షులు కె. విశ్వనాథ్ మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతాల్లో విద్య, వైద్యం, తాగునీరు, ఉపాధి, రహదారులు, గృహ వసతులు వంటి మౌలిక సదుపాయాలు ఇప్పటికీ తగిన స్థాయిలో లేవని, ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లను బలోపేతం చేయడంతో పాటు ఆదివాసీ యువతకు నాణ్యమైన విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి గాండ్ల మల్లేశంలి మాట్లాడుతూ ఆదివాసీలను వారి భూమి, అడవి,సంస్కృతి, జీవనాధారాల నుంచి వేరు చేయకుండా అభివృద్ధి విధానాలను రూపొందించాలని, నిర్వాసితులకు న్యాయమైన పునరావాసం, పరిహారం కల్పించిన తరువాతే ఏ ప్రాజెక్టునైనా ముందుకు తీసుకెళ్లాలని,ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఒక్కరోజు కార్యక్రమంగా కాకుండా ఆదివాసీల రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు,ప్రజాసంఘాలు,పౌర సమాజం నిరంతరం పోరాడాల్సిన సందర్భంగా గుర్తించాలని అన్నారు.తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్యలి మాట్లాడుతూ ఆదివాసీల భూమి-అడవి-జల వనరులపై వారి హక్కులను కాపాడటానికి, రాజ్యాంగం కల్పించిన రక్షణలను అమలు చేయడానికి ప్రజలందరూ సంఘటితంగా నిలవాలని, ఆదివాసీ గ్రామ సభ తీర్మాణాలను అమలు చేయాలనీ, పోడు భూములలో వ్యవసాయం చేసుకుంటున్న ఆదివాసీలకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమార్ స్వామి,తప్పుదు రైతు సమస్యలు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడిమడుగుల మల్లన్న ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు కే విశ్వనాథ్,తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి గాండ్ల మల్లేశం పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొంకూర్ లక్ష్మణ్, బొడ్డుపల్లి రవి,జిల్లా ఉపాధ్యక్షులు నారా వినోద్,జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ,శంకర్,తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుమ్మడి కొమురయ్య పులిపాక రవీందర్,కమిటీ సభ్యులు రాజు,అంజన్న,దస్తగిరి సామాజిక ఉద్యమకారుడు ఎరుకల రాజన్న,రామిల్ల బాబు గూళ్ల రాజు, సిహెచ్ చందు,విష్ణు, ముత్యాల గ్రామ మాజీ సర్పంచ్ లావణ్య ,నాగరాజు ,తదితరులు పాల్గొన్నారు.

# దళిత కార్పొరేటర్ సూర్యకు ఉదయ్‌రాజ్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

**- ఏఐటీయూసీ నగర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు అబ్దుల్‌కరీం, చంద్రశేఖర్ డిమాండ్..**



**గోదావరిఖని, జనంసాక్షి :** దళిత కార్పొరేటర్‌ను పెంటం ఉదయ్‌రాజ్ అవమానించినందుకు బహిరంగ క్షమాపణ చెప్పే వరకు ఏఐటీయూసీ,దళిత సంఘాలు,దళిత కార్పొరేటర్ల ఆధ్వర్యంలో దశల వారి ఉద్యమాలు తప్పవని ఎఐటీయూసీ నగర అధ్యక్ష, కార్యదర్శులు అబ్దుల్‌కరీం, శనిగరపు చంద్రశేఖర్ హెచ్చరించారు.ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో ఆదివారం రామగుండం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని గోదావరిఖని ఎల్‌బీ నగర్ షాపింగ్ కాంప్లెక్స్ ప్రాంతంలో ఏఐటియూసి రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో స్థానిక ప్రాంతాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలువలేని సన్యాసి,దద్దమ్మ,అధికార పార్టీ నేతలమని చెప్పుకునే వారి తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎల్‌బీ నగర్‌లో అభివృద్ధి పేరుతో ఆర్‌ఎంసీ (ఆర్‌ఎంఎస్),టౌన్ ప్లానింగ్ (టీపీ) అధికారులు ఉన్న షాపులను తొలగించారని తెలిపారు. శాసనసభ్యులు, మేయర్, జీఎం తదితరులు పరస్పరం మాట్లాడుకుని సింగరేణి కాంపౌండ్ వాల్ తొలగించి, ఎల్‌బీ నగర్ షాపింగ్ కాంప్లెక్స్‌కు అనధికారికంగా స్థలాన్ని కేటాయించారని వారు ఆరోపించారు.బాధితుల సమస్యలపై స్థానిక దళిత కార్పొరేటర్ మార్కాపురి సూర్య బాధితుల పక్షాన నిలబడి నాయకత్వం వహిస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకుడు పెంటం ఉదయ్‌రాజ్ వెంటనే తన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ వారు చేశారు.దళిత కార్పొరేటర్ సూర్యకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని సూచించారు.ఒకవేళ క్షమాపణ చెప్పకపోతే ఏఐటీయూసీ దళిత సంఘాలు ఎస్సీ కార్పొరేటర్లతో కలిసి పెద్ద ఎత్తున దళిత కార్పొరేటర్ మార్కాపూర్ సూర్య అండగా ఉండి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు పేర్కొన్నారు.

# ఆదివాసీలను అడవికి దూరం చేసే కుట్ర చేస్తున్న మోడీ ప్రభుత్వం

**- సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి శ్రీనివాస్..**



**గోదావరిఖని, జనంసాక్షి :** ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గోదావరిఖని కార్యాలయంలో ఆదివాసీ దినోత్సవ సభ ఆదివారం నిర్వహించారు.ఆదివాసీల హక్కులను పరిరక్షించడంతో పాటు, రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తిస్థాయిలో అమలు చేయాలని,జల్-జంగల్-జమీన్‌పై ఆదివాసీల హక్కులను కాపాడాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ డిమాండ్ చేశారు.భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా ఆదివాసీ సమాజం ఇప్పటికీ భూమి, అటవీ హక్కులు, విద్య, వైద్యం, ఉపాధి, తాగునీరు, రహదారులు వంటి అనేక సమస్యలను ఎదుర్కొంటోంది. అభివృద్ధి పేరుతో గనులు, పరిశ్రమలు, ప్రాజెక్టుల కోసం ఆదివాసీల భూములను తీసుకోవడం వల్ల అనేక కుటుంబాలు తమ జీవనాధారాన్ని కోల్పోతున్నాయి.ఆదివాసీల సంప్రదాయ హక్కులను గుర్తించి అటవీ హక్కుల చట్టం-2006ను సమర్థవంతంగా అమలు చేయాలి. అర్హులైన ప్రతి ఆదివాసీ కుటుంబానికి వ్యక్తిగత, సామూహిక అటవీ హక్కుల పట్టాలు ఇవ్వాలి. పోడు సాగుదారులసమస్యలను పరిష్కరించి, వారి సాగు భూములకు హక్కులు కల్పించాలి. ఆదివాసీల అనుమతి, గ్రామసభ నిర్ణయాలను పక్కన పెట్టి వారి భూములను ఇతర అవసరాలకు బదలాయించకుండా ఆదివాసీ ప్రాంతాల్లో నాణ్యమైన ప్రభుత్వ విద్య, హాస్టళ్లు, వైద్య సదుపాయాలు, తాగునీరు, రహదారులు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలి. అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించి, మధ్యవర్తుల దోపిడీని అరికట్టాలి. ఆదివాసీ యువతకు ఉపాధి, నైపుణ్య శిక్షణ, ఉన్నత విద్యలో మరిన్ని అవకాశాలు కల్పించాలన్నారు.గనులు, ప్రాజెక్టులు, పరిశ్రమల కారణంగా నిర్వాసితులయ్యే ఆదివాసీలకు న్యాయమైన పరిహారం, భూమి, పునరావాసం, ఉపాధి కల్పించిన తర్వాతే అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలి. ఆదివాసీ భాషలు, సంస్కృతి, సంప్రదాయాలుజీవన విధానాన్ని పరిరక్షించాలన్నారు. ఈ సభలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా పెద్దపెల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్, జిల్లా నాయకులు మార్త రాములు, గొల్లపల్లి చంద్రయ్య, కోడిపుంజుల లక్ష్మి, మార్త రాద, కలవల రాయమల్లు బత్తుల రాజన్న , శనగరపు రామస్వామి, సునీత, ఉడిగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి విజిలెన్స్ పెండింగ్ కేసులు

**- మారుపేర్ల సమస్యలపై జీఎం కార్యాలయం ఎదుట కార్మికుల నిరసన దీక్షకు..**

**- బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి మద్దతు..**




**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న విజిలెన్స్ పెండింగ్ కేసులు,మారుపేర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జీఎం కార్యాలయం ఎదుట కార్మికులు చేపట్టిన నిరసన దీక్షకు బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, సింగరేణి కోసం తరతరాలుగా ప్రాణాలను పణంగా పెట్టి, చెమటోడ్చి పనిచేస్తున్న కార్మికులకు తమ పేర్లలో మార్పులు, సవరణలు చేసుకునే కనీస హక్కు, గుర్తింపు కూడా లేకపోవడం బాధాకరమని అన్నారు.“మారుపేరు అనేది సహజమైన విషయం. దానిని సరిచేయడానికి అన్ని శాఖల్లో, అన్ని రంగాల్లో నిర్దిష్టమైన ప్రొసీజర్లు ఉన్నాయి. సాదాసీదా కార్మికులమని మా విషయంలోనే ఎందుకు ఇంత నిర్లక్ష్యం?” అని ఆమె ప్రశ్నించారు.కార్మికులు వేల కోట్ల బోనస్‌లు కానీ, అర్థం పర్థం లేని డిమాండ్లు కానీ చేయడం లేదని, తమ పేర్లలో ఉన్న సమస్యలను సరిచేసి, తమకు రావాల్సిన హక్కులు, ప్రయోజనాలు అందించాలని మాత్రమే కోరుతున్నారని తెలిపారు.‘మా పేర్లను సరిచేయడం కూడా మాకు అందని ద్రాక్షలా మిగిలిపోవడం ఎందుకు? పేర్లలోని సమస్యల కారణంగా మా శ్రమకు రావాల్సిన ప్రయోజనాలను పొందలేకపోతున్నాం. ఇది మా హక్కు, ఎవరి దయ కాదు’ అని కందుల సంధ్యారాణి అన్నారు.ప్రభుత్వాలు వస్తున్నాయి, పోతున్నాయని, సింగరేణి కార్మికులను ఓట్ల కోసం ఉపయోగించుకోవడం కాకుండా వారి వాస్తవ సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వాలు, సింగరేణి యాజమాన్యంపై ఉందన్నారు. దేశంలో సింగరేణి గొప్పతనాన్ని చెప్పుకునే పాలకులు, సింగరేణి కార్మికుల చిన్న సమస్యలను పరిష్కరించడానికి కూడా సమయం కేటాయించకపోవడం విచారకరమని అన్నారు.‘మా పేర్లను సరిచేయడం అంటే కేవలం రికార్డుల్లో మార్పు చేయడం కాదు..మా గౌరవాన్ని, మా హక్కులను కాపాడటం. మేము అడుగుతున్నది న్యాయం మాత్రమే. కార్మికులకు రావాల్సిన హక్కులు అందే వరకు వారి పోరాటానికి బీజేపీ అండగా ఉంటుంది” అని కందుల సంధ్యారాణి స్పష్టం చేశారు.విజిలెన్స్ కేసులను కూడా సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉంచకుండా, ప్రతి కేసును నిష్పక్షపాతంగా పరిశీలించి అర్హత ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలపై సింగరేణి యాజమాన్యం వెంటనే చర్చలు జరిపి, న్యాయమైన పరిష్కారం చూపాలని కోరారు.కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం అవసరమైతే ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి, కార్మికుల తరపున బీజేపీ పోరాడుతుందని కందుల సంధ్యారాణి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, లక్ష్మీనగర్ మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ, బిఎంఎస్ నాయకులు పెండెం సత్యనారాయణ,నాయకులు తడగొండ నరసన్న,అంకరి భరత్,పాకాల నరసింహారెడ్డి,బియ్యాల మహేందర్,అందే రాజ్ కుమార్‌చారి, పాల్గొన్నారు.